



# విజయభాను






విశాఖపట్నం, మంగళవారం 29-01-2019 | VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION | సంపుటి : 42 సంచిక : 119 పేజీలు : 8 వెల : 1 రూపాయి

### అగ్రవర్ణాలలో ఉన్న పేదలకూ

# సంక్షేమ ఫలాలందిస్తాం


**పథకాలు అందరికీ చేరాలి**

**జన్మభూమిలో సమస్యలు పరిష్కరించండి**

**రాష్ట్ర బంద్‌కు సీఎం పరోక్ష మద్దతు**

**కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్‌లో చంద్రబాబు**





అమరావతి: ప్రకృతిసేద్యంపై అధికారులు బాధ్యత తీసుకుని దృష్టి పెట్టాలని ఏపీ సీఎం చంద్రబాబు సూచించారు. జిల్లా కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో సీఎం మాట్లాడారు. జన్మభూమి కార్యక్రమంలో అధికారుల దృష్టికి వచ్చిన సమస్యలను సత్వరమే పరిష్కారం చేయాలని.. పరిష్కారం చేయలేని వాటిని ఎందుకు చేయలేదో ప్రజలకు తెలియజేయాలని ఆయన ఆదేశించారు. అన్న క్యాంటీన్ల పెండింగ్ సమస్యలను పరిష్కరించాలన్నారు. ఆదరణ, ఇతర సంక్షేమ కార్యక్రమాలపై క్షుణ్ణంగా సమీక్షించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. సంక్షేమ పథకాలు చివరి లబ్ధిదారుని వరకు చేరేలా చూడాలన్నారు. వచ్చే ఖరీఫ్ సీజన్‌కు ఏం చేయగలుగుతామో ఇప్పట్నుంచే ప్రణాళికలు రూపొందించాలని చంద్రబాబు సూచించారు.

ఏ కార్యక్రమం చేసినా ప్రజల్లో సంతృప్తిశాతం పెరగాలని.. జనాభా దామాషా ప్రకారం పేదరిక నిర్మూలన కార్యక్రమాలు ముమ్మరం చేస్తామని కలెక్టర్లతో చెప్పారు. సమాజంలో ఎవరూ మేం పేదవాళ్లం.. మాకు గుర్తింపు లేదని బాధపడే పరిస్థితి ఉండకూడదన్నారు. అగ్రవర్ణాలలో ఉన్న పేదలకు కూడా సంక్షేమ తరువాయి 2లో..

## లిమ్కా బుక్‌లో చోటు సంతోషకరం

వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణంలో చిత్తూరు జిల్లా లిమ్కా బుక్‌లో చోటు దక్కించుకోవడం సంతోషమని, ఇన్నోవేషన్స్‌లో మనం నెంబర్ వన్ కావాలని సీఎం చంద్రబాబు ఆకాంక్షించారు. చంద్రబాబు వేసవిలో తాగునీటి సరఫరాపై ఇప్పటి నుంచే దృష్టిపెట్టాలని ఆయన సూచించారు. కొత్త రేషన్ కార్డులు, స్ప్లిట్ కార్డుల కోసం 55,540 దరఖాస్తులు వచ్చాయని, 7,024 దరఖాస్తులను తిరస్కరించామని తెలిపారు. వచ్చే నెల 2, 3, 4 తేదీల్లో 4 లక్షల ఇళ్లలో గృహప్రవేశం చేస్తామని, ఆర్టీజీ డేటాలో ఇంకా పర్‌ఫెక్షన్ రావాలన్నారు. ల్యాండ్ హబ్, సీఎంఎఫ్ఎస్ వ్యవస్థలు మెరుగుపడ్డాయని సీఎం చెప్పారు. ఆర్టీజీకి, ఆయాశాఖల క్షేత్రస్థాయి పరిశీలనకు అనుసంధానం ఉండట్లేదని, ఆర్టీజీ సమాచార ఆధునికీకరణలో వెనుకబడుతోందని ఆయన పేర్కొన్నారు. వచ్చేనెల 2లోపు పెన్షన్ సమస్యలను పరిష్కరించాలని, పెండింగ్‌లోని టాయిలెట్స్ దరఖాస్తులను పరిష్కరించాలని చంద్రబాబు ఆదేశించారు.

### త్వరలో అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా

# ఈసీ కీలక ఆదేశాలు..

**పలు రాష్ట్రాలకు లేఖలు**




దిల్లీ: త్వరలో లోక్‌సభతో పాటు పలు రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా కేంద్ర ఎన్నికల సంఘం రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల ఎన్నికల సంఘం ప్రధాన అధికారులకు, ఆయా రాష్ట్రాల సీఎస్‌లకు లేఖ రాసింది. పోలింగ్ విధులు నిర్వర్తించే ప్రభుత్వ అధికారుల బదిలీలు, నియామకాల విషయంలో స్పష్టమైన సూచనలు చేసింది. అధికారులకు సొంత జిల్లాల్లో పోస్టింగులు ఇవ్వరాదని ఈసీ సూచించింది.

గత నాలుగేళ్లలో వరుసగా మూడేళ్లపాటు పనిచేసిన జిల్లాల్లో ఉద్యోగులకు ఎన్నికల విధులు అప్పగించరాదని తరువాయి 2లో..

## పార్టీ బీసీ నేతలతో జగన్ కీలక భేటీ



హైదరాబాద్: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ బీసీ నాయకులు పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్ రెడ్డితో కీలక భేటీ అయ్యారు. సోమవారం పార్టీ కేంద్ర కార్యాలయంలో జరిగిన ఈ సమావేశంలో పలు కీలక విషయాలు చర్చించినట్టు సమాచారం. ఈ భేటీలో వైఎస్సార్ సీపీ కీలక నేతలు జంగా కృష్ణమూర్తి, బొత్స సత్యనారాయణ, జోగు రమేష్, పార్థసారథి, పిల్లి సుభాష్ చంద్రబోస్, మేపిదేవి వెంకటరమణ, విజయసాయి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బ్యాంకర్లతో ఆర్‌బీఐ గవర్నర్ భేటీ



దిల్లీ: త్వరలో పరపతి విధాన సమీక్ష ఉన్న నేపథ్యంలో ఆర్‌బీఐ గవర్నర్ శక్తికాంత దాస్ సోమవారం ప్రభుత్వ రంగ బ్యాంక్‌ల సీఈవోలతో భేటీ అయ్యారు. బ్యాంకింగ్ రంగం నుంచి ప్రభుత్వం ఏమి ఆశిస్తోందో అనే విషయాన్ని తెలిపారు. ఫిబ్రవరి 7వ తేదీన ఈ ఆర్థిక సంవత్సరంలో ఆర్‌బీఐ ఆరో పరపతి విధాన సమీక్ష జరగనుంది. బ్యాంకింగ్ రంగం నుంచి ఆర్‌బీఐ ఏమి ఆశిస్తోందో వారికి తెలియజెప్పడం కోసం భేటీ అయ్యాము. దీంతోపాటు ప్రస్తుత, భవిష్యత్తు తరువాయి 2లో..

### బడుగు బలహీన వర్గాలకు

# శాశ్వత గృహకల్పనే ధ్యేయం

**32 వేల కోట్ల ఖర్చుతో 20 లక్ష 18 వేల గృహాలు**

**ఎన్టీఆర్ భరోసా పింఛను పెంపు**

**రాష్ట్ర గృహనిర్మాణ శాఖ మంత్రి కాలువ శ్రీనివాసులు**



వార్త 3వ పేజీలో..

## రాఫెల్ టేపుల వ్యవహారంలో పారికర్‌పై చర్యలేవీ?



న్యూఢిల్లీ: వివాదాస్పద రాఫెల్ డీల్‌కు సంబంధించిన ఫైళ్లు తన వద్దే ఉంచుకున్న గోవా ముఖ్యమంత్రి మనోహర్ పారికర్‌పై చర్య తీసుకోవాలని కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్ గాంధీ సోమవారం ఓ ట్వీట్‌లో డిమాండ్ చేశారు. 'రాఫెల్‌పై గోవా ఆడియో టేపులు విడుదల చేసి 30 రోజులైంది. దీనిపై ఎఫ్ఐఆర్ నమోదు చేయడం కానీ దర్యాప్తునకు ఆదేశించడం కానీ ఇంతవరకూ జరగలేదు. మంత్రిపై ఎలాంటి చర్యలూ లేవు. అవి అసలైన టేపులే. ఆ టేపులతో రాఫెల్ సీక్రెట్లు బయటపడతాయి. ఆ టేపులు కలిగి ఉండటం వల్లే పారికర్‌కు పీఎంపై అధిపత్యం వస్తుంది' అని ఆ ట్వీట్‌లో రాహుల్ పేర్కొన్నారు.

రాహుల్ డీల్‌కు సంబంధించిన అన్ని ఫైళ్లూ గోవా సీఎం మనోహర్ పారికర్ దగ్గరే ఉన్నట్టు చెబుతున్న ఓ ఆడియో క్లిప్‌ను కాంగ్రెస్ పార్టీ ఈనెల మొదట్లో విడుదల చేసింది. ఈ డీల్‌కు సంబంధించి గోవా మంత్రి విశ్వజిత్ రాణే మరో వ్యక్తితో మాట్లాడిన టేప్ ఇదని కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి రణ్‌దీప్ సింగ్ తరువాయి 2లో..







### 325 మంది చిన్నారులను రక్షించాం

**బాల కార్మికులను పనిలో పెట్టుకుంటే చర్యలు**

**సీపీ సీపీ అంజనీ కుమార్**



హైదరాబాద్: బాల కార్మికులను పనిలో పెట్టుకుంటే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హైదరాబాద్ సీపీ అంజనీ కుమార్ హెచ్చరించారు. ఆపరేషన్ స్మైల్‌లో భాగంగా పలు పరిశ్రమలు, దుకాణాలపై దాడులు చేసి 325 మంది చిన్నారులను కాపాడినట్లు అంజనీ కుమార్ తెలిపారు. వీరిలో 11 మంది బాలికలు కూడా ఉన్నారు. 272 మంది చిన్నారులను వారి తరువాయి 2లో..




# టీడీపీ గుండెచప్పుడు బీసీలే..ఎమ్మెల్యే గీత



విజయనగరం : తెలుగుదేశం పార్టీ గుండెచప్పుడు బిసిలేనని రాజమండ్రిలో నిర్వహించిన జయహెూ బీసీ సదస్సు ద్వారా నిరూపితమైందని ఎమ్మెల్యే మీసాల గీత, మున్సిపల్ చైర్మన్ ప్రసాదుల రామకృష్ణ అన్నారు. రాజమండ్రి సభతో ప్రతిపక్షాల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయన్నారు. పార్టీ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మీసాల గీత, మున్సిపల్ చైర్మన్ ప్రసాదుల రామకృష్ణ మాట్లాడుతూ జయహెూ బిసి సభ ప్రతిపక్షాలకు చెంపపెట్టు అని అన్నారు. 100 శాతం బిసిలు టిడిపితోనే ఉన్నారని జయహెూ బిసి సదస్సుతో నిరూపితమైందని సంతోషం వ్యక్తం చేశారు. బిసిల అండతో మరోసారి చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి కాబోతున్నారన్నారు. బిసిల ఐక్యతను దెబ్బతీయాలనే కుట్ర జరుగుతోందని, కుట్రలను తిప్పికొట్టాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. రాజమండ్రిలో విజయవంతంగా నిర్వహించిన జయహెూ బిసి సదస్సు స్ఫూర్తిని ప్రజల్లోకి తీసుకుని వెళ్లాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. బీసీ హామీలన్నింటినీ ప్లెక్సీలతో ప్రచారం చేయాలని నిర్ణయించామన్నారు. రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం గెలుపు ఏకపక్షం కానున్నదని ఆశాభావం వ్యక్తం చేశారు. క్షత్రియ, రెడ్డి, కమ్మ తదితర అగ్రవర్ణాల పేదలకు కూడా న్యాయం చేస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారన్నారు. ప్రతిపక్ష పార్టీ నాయకులు ఓర్వలేక కడుపుమంటతో చౌకబారు విమర్శలు చేస్తున్నారని ఎద్దేవా చేశారు. ప్రతిపక్ష నాయకుల మాటలను ప్రజలు నమ్మేస్థితిలో లేరన్నారు. ఈ సందర్భంగా ముఖ్య మంత్రి సహాయనిధి ద్వారా వచ్చిన సుమారు 10లక్షల రూపాయల చెక్కులను తొమ్మిదిమంది లబ్ధిదారులకు అందజేశారు. ఈ సమావేశంలో పట్టణ పార్టీ అధ్యక్షులు డా.వి.ఎస్.ప్రసాద్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ బొద్దల నర్సింగరావు, వైస్ చైర్మన్ కనకల మురళీమోహన్, రాష్ట్ర కార్యదర్శి ఎస్ఎన్ఎం రాజు, జడ్పీటీసీ తుంపల్లి రమణ, పార్టీ నాయకులు విజ్జపు ప్రసాద్, మద్దాల ముత్యాలరావు, కర్రోతు నర్సింగ రావు, ఎస్కెఎం భాష, కెంగువ శ్రీను, గంటా పోలినాయుడు, ఉండ్రాళ్ల వెంకట ప్పారావు, మేకా కాశీవిశ్వేశ్వరుడు, తోలాపి మోహనరావు తదితరులు పాల్గొన్నారు.

## సిఐ భాస్కరరావు నూతన బాధ్యతలు స్వీకరణ



మల్కాపురం : మల్కాపురం పోలిస్ స్టేషన్ లో లా అండ్ ఆర్డర్ సిఐ లంక భాస్కరరావుకి నూతన గా బాధ్యతలు స్వీకారం చేపట్టినదుకు వైస్సార్సీపీ నాయకులు మరియు మాజీడిప్యూటీ మేయర్ దాడి సత్యనారాయణ అభినందనలు తెలిపారు అనంతరం ఆయన మాట్లాడుతూ పారిశ్రామిక ప్రాంతంలో పలు సమస్యల పైన ఆయన సీఐతో చర్చించారు రద్దీగా ఉన్న ప్రాంతాల్లో మల్కాపురం శ్రీహరిపురం శ్రీనాథ పురం జనతా కాలనీ సింధియా కోరమాండల్ తదితర ప్రాంతాల్లో ఎక్కువగా జన సంచారం ఎక్కువగా ఉండడం వల్ల నిఘా ఎక్కువ పెట్టాలని రాత్రి వేళలో కుర్రకారులు మద్యం సేవించి రెచ్చిపోతున్నారు వీరికి అడ్డుకట్ట వేయాలని మద్యం దుకాణాలు రాత్రి వేళల్లో టైం కి మూయించాలని ఆయన మల్కాపురం పోలీ సులకు కోరారు కోరారు.

## పార్క్ సెంటర్లో సంబరాలు



అనకాపల్లి : ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గవర్లకు ప్రత్యేక కార్పోరేషన్ ప్రకటించడంపై సోమవారం మళ్లసురేంద్ర ఆధ్వర్యంలో పార్క్ సెంటర్లో బాణాసంచా కాల్చి మిటాయిలు పంపిణీ చేసి సంబరాలు చేసుకున్నారు. చంద్రబాబునాయుడ ఫ్లెక్సీకి పాలాభిషేకం, పూలాభిషేకం చేసారు. ఈసందర్భంగా మళ్ల సురేంద్ర మాట్లాడుతూ ఈ గవర కార్పోరేషన్ రావడం కోసం ఎమ్మెల్యేలు పీలా గోవింద సత్యనారాయణ, పెతకం శెట్టి గణ బాబు, బుద్ధ వెంకన్న, నిర్విరామకృషి చేసారని సురేంద్ర అన్నారు. అంతేకాకుండా ఈ కార్పోరేషన్ వలన గవర యువకులకు పేద వారికి ఏ రుణాలు కావాలన్నా ఈ కార్పోరేషన్ ఇప్పిస్తామని, మళ్ళ సురేంద్ర తెలిపారు. ఈ కార్యక్రమంలో కొణతాల రత్నకుమారి, పెంటకోట సుబ్రమణ్యం, బుద్ధ భూలోకనాయుడు, కొణతాల శ్రీనివాసరావు, పివి రమణ, తదితరులు పాల్గొన్నారు.

## 48వ రోజుకు చేరిన దీక్షలు



అనకాపల్లి : అనకాపల్లి మండలం టి. వెంకుపాలెం గ్రామ పరిధిలోని సర్వే నెంబరు 67,68 లో గల భూమిలో సాగు రైతులకు పరిహారం చెల్లించాకే భూములు సేకరించాలనే డిమాండ్ తో జనసేన పార్టీ నియోజకవర్గ నాయకులు కొణతాల సీతారాం చేపట్టిన రిలే దీక్షలు సోమవారం నాటికి 48 వ రోజుకు చేరు కున్నాయి. గ్రామానికి చెందిన రైతులు పలువురు ఈ దీక్షలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం పరిహారం చెల్లించే వరకూ సీతారాం ఆధ్వర్యంలో తమ పోరాటం కొనసాగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు షేక్ ఉమర్, దాడి బుజ్జి, పాము పైడిరాజు, వినోద్,రాజనాల శ్రీకాంత్, జగదీష్, రైతులు కుండల లోవరాజు, ఉరుకూటి అప్పారావు, భరణికాన ముత్యాలు పాల్గొన్నారు.

## పంచాయితీ కార్యదర్శి పరీక్షలకు ఉచిత శిక్షణ

విజయనగరం: పంచాయితీ కార్యదర్శి 2019 పరీక్షలకు బి.సి,ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు ఉచిత శిక్షణ పొందేరదుకు దర ఖాస్తులుకోరుచున్నారు. అభ్యర్థులు విద్యార్హత, ఆదాయ ,కులం ధృపత్రాల నకళ్లు పరీక్షకు పెట్టుకున్న దరఖాస్తు (ఆన్‌లైన్) పత్రం, పాస్‌పోర్ట్ ఫొటోతో 29వ తేదీ నుంచి వచ్చేనెల 6వ తేదీలోగా దరఖాస్తుచేసుకోవచ్చని తెలిపారు. గురజాడ అప్పారావు డైరక్టర్ ఏపిబిసి స్టడీ సర్కిల్ సంస్కృత కళాశాల, విజయనగరం చిరు నామాకు సంప్రదించాలని తెలిపారు. స్టైఫండ్, ఉచిత స్టడీ మెటీరియల్ ఇవ్వడం జరుగుతుందని, వివరాలకు 8985492802, లేదా 8330967871 నెంబర్లకు సంప్రదించాలని కోరారు.

## మండల పరిషత్ కార్యాలయంలో బడ్జెట్ అమోద కార్యక్రమం



పరవాడ: మండల పరిషత్ కార్యలయంలో సోమవారము 2019-2020 సంవత్సరముగాను బడ్జెట్ అమోదంకార్యక్రమం జరిగింది.ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపిపిమాసవరపు అప్పలనాయుడు హజరైన్నారు.2019-2020 సంబందించి 1,56820000 అంచనా బడ్జెట్ ను ఎమ్ డి ఒ కరూణాకుమారి ప్రవేశపెట్టారు. ఈ బడ్జెట్ ను సభ్యులు అందరూ ఎకగ్రీవంగా అమోదించారు. ఈ కార్యక్రమంలో పరవాడ ఎంపిటిసిసభ్యులు సిరపురపు అప్పలనాయుడు, తాణాంఎంపిటిసి సభ్యులు కన్నూరుదేవి, గొర్లివానిపాలెం ఎంపిటిసి సభ్యులు డాక్టర్ గొర్లి శ్రీనువాసురావు, టిడిపినాయకులు కన్నూరువెంకటరమణ,ఇందలకొండలరావు తదితరులు పాల్గొన్నారు.

## బీసీలకు దేశం పార్టీతో రిక్త హస్తం: వైయస్సార్ నేత చినశ్రీను



విజయనగరం: బి.సి.జయహెూ సభలు నిర్వహణద్వారా వారి మద్దతుతో తిరిగి గద్దె నెక్కాలన్న ఆయన ఆశలు నెరవేరవని, బి.సి.లకు ఆయన చేసింది శూన్యమని జిల్లా వైయస్సార్ కాంగ్రెస్‌పార్టీ రాజకీయవ్యవహారాల సమన్వయకర్త మజ్జి శ్రీని వాసరావు(చినశ్రీను) అన్నారు. సోమవారం స్థానిక సత్యా కార్యా లయంలో విలేఖరుల సమావేశంలో మాట్లాడారు.బీసిలను తాను ఉద్ధరిస్తున్నట్లు చంద్రబాబు గొప్పలు చెప్పుకుంటున్నారని ఆ సామాజిక వర్గంలోని కులవృత్తులు వారికి నాలుగు పనిముట్లు ఇచ్చి వారి బ్రతుకులు బాగు చేసినట్లు చెప్పుకోవడం హాస్యాస్పదంగా ఉందన్నారు.2004లో ముఖ్యమంత్రి భాధ్యతలు స్వీకరించిన రాజశేఖరరెడ్డి నిరంతరం వెనుకబడిన ప్రజల ఉన్నతికే పనిచేసారని, జీవ క్రాంతి పథకంతో యాద వులను, పశుక్రాంతితో రైతులను, డ్వాక్రాలకు ఆర్థిక సహకారం అందించారనాౡరు. ఫీజురీయంబర్స్‌మెంటు పథకంతో బీసి విద్యార్ధులను ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దిన ఘనత మాదే అన్నారు.బీసిలను ఓటు బ్యాంకుగా భావించి ఎన్నికలుకు మరో 20రోజులలో ఎన్నికలు షెడ్యూలు విడుదల కానుండగా బీసిలకు వరాలు ప్రకటించడం వారిని మోసగించడమే నన్నారు. రాజకీయ లబ్ధికొరకు 10వేలుతో మహిళలకు పసుపు కుంకుమ పథకం ప్రకటించి, పోస్టుడేటెడ్ చెక్కులు ఇచ్చిన తీరు దేశంలో ఎక్కడా లేదన్నారు. మహిళల కిచ్చిన డ్వాక్రా రుణాల మాఫీ ఇప్పటికి పూర్తి స్థాయిలో అమలు చేయలేదని విమర్శించారు. తాను రుణాలు మాఫీ చేస్తానని మహిళలు డ్వాక్రా రుణాలు బ్యాంకులకు తీర్చ వద్దని చెప్పిన చంద్రబాబు మాట నమ్మిన మహిళలు మోస పోయారన్నారు. బీసి విద్యార్ధులను ఉన్నత చదువులు కొరకు విదేశాలకు పంపానని చెబుతున్న చంద్రబాబునాయుడు జిల్లాలో ఎంతమంది బీసి విద్యార్ధులను విదేశాలకు పంపారో చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. నవరత్నాలలో ఒక రత్నాన్ని చంద్రబాబునాయుడు దొంగిలించి పెన్షన్లు పెంపు ప్రకటించుకున్నారని ఎద్దేవా చేశారు. బీసి నినాదంతో జిల్లా పార్టీనేతలు నిర్వహించిన సభలో ఏ ఒక్క బిసి నాయకుడితో నైనా మాట్లాడించారా అని ఆయన ప్రశ్నించారు. ఉన్నత వర్గానికి చెందిన వైసిపి ఫిరాయింపు ఎమ్మెల్యే, మంత్రి సుజయకృష్ణరంగారావు , పార్లమెంటు సభ్యులు అశోక్‌గజపతిరాజు బీసి వేదికపై మాట్లాడడం ఆశ్చర్యం పరచిందన్నారు. జిల్లాలో బిసి కులానికి చెందిన మహిళ మంత్రిని తొలిగించి అగ్రకుల పార్టీఫిరాయింపు ఎమ్మెల్యేని మంత్రిగా చేసిన చంద్రబాబునాయుడు బీసిలను ఉద్ధరిస్తాననడం నేతి బీరకాయ సామెతను గుర్తు చేస్తుందని విమర్శించారు. 2019 ఎన్నికలలో మోసపోయిన బీసిలు చంద్రబాబుకు బుద్ధి చెప్తారన్నారు.

బోగస్ సర్వేలు - ఓట్లు తొటిగింపు అడ్డుకుంటాం : జిల్లాలో సర్వేలు పేరిట అధికార పార్టీనేతలు పురమాయించిన కొందరు యువకులు ఓటరు జాబితాలు, లాబ్‌ట్యాబ్‌లతో జిల్లాలో సర్వేలు నిర్వహిస్తూ వైయస్సార్‌కాంగ్రెస్ పార్టీ సానుభూతి పరుల ఓట్లు తొలిగింపుకు పూనుకుంటున్నందున ప్రజలు అప్రమత్తంగాఉండాలని మజ్జి శ్రీనివాసరావు హెచ్చరించారు.వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియరు నాయ కులు బొత్స సత్యనారాయణ నాయకత్వంలో జిల్లా స్థాయి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ క్రియాశీల నాయకులతో పాటు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ, మాజీ ప్రజాప్రతినిధులతో మంగళవారం సమావేశము ఏర్పాటు చేశామన్నారు. పార్టీనాయకులు ఓట్లు తొలిగింపులు విషయంపై ప్రజలను చైతన్య వంతులను చేస్తామన్నారు. బొత్స సత్యనారాయణ సారథ్యంలో అక్రమ తొలిగింపులు, బోగస్ సర్వేలపై ఎన్నికల కమీషనుకు పోలీసులకు పిర్యాదు చేయనున్నామని శ్రీనివాసరావు తెలిపారు. సమావేశంలో పార్టీ జిల్లానాయకులు పిళ్ళా విజయకుమార్, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శులు అంబళ్ళ శ్రీరాములు నాయుడు, కె.వి.సూర్యనారాయణరాజు, డిసిసిబి ఉపాధ్యక్షులు చనమల్ల వెంకటరమణలు పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

## అగ్రవర్ణాలలో ఉన్న పేదలకూ సంక్షేమ ఫలాలందిస్తాం

ఫలాలు అందిస్తామని సీఎం స్పష్టం చేశారు. విభజన హామీలు, రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వాలని కేంద్రాన్ని డిమాండ్ చేస్తూ ఫిబ్రవరి 1న ప్రత్యేక హోదా సాధన సమితి తలపెట్టిన రాష్ట్ర బంద్‌కు సీఎం చంద్రబాబు పరోక్షంగా మద్దతు తెలిపారు. ఆరోజు నిర్వహించాల్సిన జన్మభూమి సమస్యల పరిష్కారాన్ని 2, 3 ,4 తేదీలకు వాయిదా వేశారు. ఈమేరకు కలెక్టర్లకు సీఎం ఆదేశాలు జారీ చేశారు.

## త్వరలో అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా ఈసీ కీలక ఆదేశాలు..

తన లేఖలో పేర్కొంది. 2019 మార్చి 31 వరకు ఒకే జిల్లాలో పదవీకాలం మూడేళ్ల పూర్తవ్వనున్న ఉద్యోగులకు సదరు జిల్లాలో పోస్టింగ్ ఇవ్వరాదని స్పష్టంచేసింది. 2017 మే 31కి ముందు సాధారణ ఎన్నికలు, ఉప ఎన్నికల్లో విధులు నిర్వర్తించిన జిల్లాల్లో.. డీఈవో, ఆర్వో, ఏఆర్వో, ఎస్హెలకు తిరిగి పోస్టింగ్‌లు ఇవ్వరాదని సూచించింది. 2019లో లోక్‌సభతో పాటు ఏపీ, అరుణాచల్‌ప్రదేశ్, ఒడిశా, సిక్కిం రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా ఎన్నికల సంఘం ఈ లేఖలు రాసింది.

## రాఫెల్ టేపుల వ్యవహారంలో పారికర్‌పై చర్యలేవీ?

సూర్జేవాలా తెలిపారు. 2016లో ఇండియా-ఫ్రాన్స్ మధ్య రాఫెల్ డీల్‌పై సంతకాలు జరిగినప్పుడు కేంద్ర రక్షణ శాఖ మంత్రిగా పారికర్ ఉన్నారని, ఆయన బెడ్‌రూంలోనే ఇందుకు సంబంధించిన ఫైళు ఉన్నాయని రాణే చెప్పినట్టు ఆ టేప్‌లో ఉందని కాంగ్రెస్ పార్టీ ఆరోపించింది. అయితే, ఆ ఆరోపణలను రాణే ఖండించారు. కాంగ్రెస్ టేపు నకిలీదని, రాఫెల్ డీల్ గురించి కానీ, డాక్యుమెంట్ల గురించి కానీ పారికర్ ఎలాంటి ప్రస్తావన చేయలేదని రాణే వివరణ ఇచ్చారు.

## బ్యాంకర్లతో ఆర్‌బీఐ గవర్నర్ భేటీ

అంశాలపై చర్చించాము, అని శక్తికాంత్ దాస్ వెల్లడించారు. ఫిబ్రవరిలో జరగబోయే పరపతి సమీక్షలో ఆర్‌బీఐ వడ్డీ రేట్లను తగ్గించనుందని విశ్లేషకులు భావిస్తున్నారు. తమ పాలసీలో సవరణలు తీసుకొచ్చి నిధుల లభ్యతను పెంచవచ్చు. గత ఏడాదితో పోలిస్తే సీపీఐ సగానికి పైగా తగ్గుముఖం పట్టింది.

## 325 మంది చిన్నారులను రక్షించాం

తల్లిదండ్రులకు అప్పగించగా 53 మంది చిన్నారులను బాలసదన్‌లో చేర్పించారు. బాల కార్మికులను పనిలో పెట్టుకున్నందుకు యజమానులకు రూ.6.75 లక్షలు జరిమానా విధించినట్లు సీపీ తెలిపారు. కొంతమంది దళారులు బిహార్, ఝార్ఖండ్, ఉత్తర్‌ప్రదేశ్‌తో పాటు పక్కదేశమైన నేపాల్ నుంచి కూడా పిల్లల్ని తీసుకొచ్చి పనిలో పెడుతున్నారని చెప్పారు. బాల కార్మికుల్లో కొంతమంది పిల్లల్ని పాఠశాలల్లోనూ చేర్పించినట్లు అంజనీ కుమార్ తెలిపారు.

## కోటిరెడ్డికి డాక్టరేట్




కాకినాడ : తూర్పు గోదావరి జిల్లా కోరింగి కైట్ కళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న మున్నంగి కోటిరెడ్డికి పీహెచ్‌డీ లభించింది. ఆయన రాసిన పర్ఫార్మెన్స్ ఆఫ్ ఎవల్యూషన్ అండ్ ఇంప్రూమెంట్ ఆఫ్ మైక్రో స్ట్రిఫ్ పేజ్ యాంటీనా ఫర్ వైర్లెస్ కమ్యూనికేషన్ అన్న సిద్ధాంత వ్యాసానికి ఈ అవార్డు లభించింది. రాయిపూర్ లోని కళింగ విశ్వవిద్యాలయం ఈ డాక్టరేట్ కైట్ ఇంజనీరింగ్ అసిస్టెంట్ ప్రొఫెసర్ కోటిరెడ్డికి డాక్టరేటు ఇవ్వడంతో కోటిరెడ్డి పలువురు ప్రముఖులు,సన్నిహితులు, అధ్యాపక బృందం, తదితరులు అభినందనలు తెలిపారు.

## సేవకు పురస్కారం : చిట్టి బాబుకు అభినందనలు



కాకినాడ : తూర్పుగోదావరి జిల్లా కాకినాడ కేంద్రంగా శారదా స్వచ్ఛంద సేవా సంఘం స్థాపించి గత 20 సం॥లుగా నిర్విరామంగా నిరుపేదలకు సేవలందిస్తున్న నక్కా చిట్టిబాబు సేవలకు పురస్కారం లభించింది. 70వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా కలెక్టర్ కార్తి కేయ మిశ్రా చేతుల మీదుగా ఈ పురస్కారం అందుకున్నారు.ఈసందర్భంగా సంస్థ ఛైర్మన్ నక్కా చిట్టిబాబు మాట్లాడుతూ నిరుపేదలకు సహాయ పడాలనే తపనతో ఈ సంస్థ ఏర్పాటు చేసి అనేక సేవా కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. సేవ చేయడంలో ఆత్మ సంతృప్తి కలుగుతుందన్నారు. తన సేవలను గుర్తించి గతంలో 11 అందుకోగా ఇప్పుడు కార్తికేయ మిశ్రా చేతుల మీదుగా ఈ అవార్డులు అందుకోవడం ఆనందంగా ఉందన్నారు. పురస్కార మరింత బాధ్యత పెంచుతుందన్నారు.ఈసందర్భగా పలు వురు చిట్టిబాబుకు అభినందనలు తెలిపారు.

## నాయీ బ్రాహ్మణులకు కార్పొరేషన్ ఏర్పాటుపై హర్షం



కాకినాడ : గత కొన్ని సంవత్సరాలుగా నిరుపయోగంగా ఉన్న ఫెడరేషన్‌ను కార్పొరేషన్ గా మారుస్తానని ముఖ్యమంత్రి నారా చంద్రబా బు నాయుడు ప్రకటించడంపై నాయీ బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షులు ఎఎస్ఎన్ మూర్తి హర్షం వ్యక్తం చేసారు. ఈ సందర్భంగా మూర్తి మాట్లాడుతూ రాజమహేంద్రవరంలో జరిగిన జయహో బీసీ బహిరంగ సభలో ముఖ్యమంత్రి నాయీ బ్రాహ్మణుల కుల వృత్తి షాపులకు 150 యూనిట్ల ఉచిత విద్యుత్ ప్రకటించడం చాలా ఆనందంగా ఉందన్నారు. అనంతరం ప్రచార కార్యదర్శి అయినవిల్లి సూర్యభాస్కరరావు మాట్లాడుతూ దశాబ్దకాలంగా నాయీ బ్రాహ్మణు లు ఎదురుచూస్తున్న 50 ఏళ్ళకు వృద్ధాప్య ,వైరాగ్య ఫించను, వంటి పథకాలు త్వరిత గతిన అమలు చెయ్యాలన్నారు. ఈ సందర్భంగా తమ సంఘానికి అన్ని విధాలా సహకరిస్తున్న ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వర రావును గజమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నిత్య అన్నదాన పథకానికి రూ.50 వేలు విరాళము

అన్నవరం :తూ.గో జిల్లా ప్రముఖ పుణ్య క్షేత్రము అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామి వారి సన్నిధిలో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న నిత్య అన్నదాన పథకానికి విశాఖపట్నం గ్రామానికి చెందిన వెంపరాల వెంకట సత్యనారాయణ మూర్తి రూ.50 వేల దేవస్థానం ఈవో వేంద్ర.త్రినాధ రావుకి అందజేసే దీనిపై వచ్చే వడ్డీతో ప్రతి సంవత్సరం శ్రావణ శుద్ధ విదియ రోజున వెంపరాల అన్నపూర్ణ పేరున అన్నదానం చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో దేవస్థానం పిఆర్వో తులా. రాముడు ఆర్ఐ భాస్కర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## సత్యదేవున్ని దర్శించిన బీసీ కమిటీ చైర్మన్ ఎమ్మెల్సీ తిప్పేస్వామి

అన్నవరం: తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రం అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామి వారిని బీసీ కమిటీ చైర్మన్ ఎమ్మెల్సీ తిప్పేస్వామి శ్రీ స్వామివారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆయనకు ఆలయ ఈవో త్రినాధరావు ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికారు.దర్శనానంతరం వేద పండితులు వేద ఆశీస్సులు అందజేశారు. అనంతరం ఈవో త్రినాథరావు ఆయనకు శ్రీ స్వామివారి ప్రసాదాన్ని అందజేశారు. ఈ కార్య క్రమంలో ఏసి ఈరంకి. జగన్నాధరావు,పిఆర్ఓ తులా.రాముడు తదితరులు పాల్గొన్నారు.

# పెంచిన పింఛన్లు అందజేయాలి

## మంత్రి అయ్యన్న ఆదేశం



నర్సీపట్నం: ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం పెంచిన పింఛన్లను పండగ వాతావరణంలో ప్రతి మండలంలోనూ మూడు రోజుల్లో పంపిణీ చేయాలని రాష్ట్ర మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు అధికారులకు ఆదేశించారు. ప్రతిరోజు 9 పంచాయతీలో కార్యక్రమాన్ని ఏర్పాటు చేసేందుకు డిఆర్డిఎ అధికారులు గ్రామ ప్రత్యేక అధికారులు బాధ్యత వహించాలన్నారు. ఆదరణ పథకాలతో పాటు హౌసింగ్ కార్పొరేషన్, బీసీ కార్పొరేషన్, వ్యవసాయ శాఖ తదితర శాఖలకు మరొక సమావేశంలో సంక్షేమ పథకాలు అందజేసేందుకు ఏర్పాట్లు చేయాలని ఆర్డీవో విశ్వేశ్వరరావుకి మంత్రి ఆదేశించారు. లబ్దిదార్లు ఇబ్బంది పడకుండా ఏర్పాటు చేయాలని, అర్హులైన వారిని మాత్రమే సభకు వచ్చేలా చూడాలని మంత్రి తాసిల్దార్‌లకు ఎంపీడీవోలకు సూచించారు.

# పంచగ్రామల భూసమస్యపై 48గం. నిరాహారదీక్ష ముగింపు




సింహాచలం : పంచగ్రామాల భూసమస్య పరిష్కారం కోరుతూ సమైఖ్య ప్రజా రైతు సంక్షేమ సంఘము ఆధ్వర్యంలో చెపట్టిన 48గంటల నిరాహారదీక్షను మాజీ వైస్ ఛాన్సలర్ కె ఎస్ చలంగారు హాజరై దీక్షచేపట్టిన వారికి నిమ్మరసం త్రాగించి దీక్షవిరమింపచేసారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్నోఏళ్లుగా పంచగ్రామల ప్రజలు భూసమస్యతో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారుఅని టిడిపి నాయకులు అధికారంలోకి రాగానే సమస్య పరిష్కరిస్తామని చెప్పి కాలంగడిపేసారని ఇప్పుడు సమస్య కోర్టులో ఉందని మాటలుచెప్పున్నారని ఇప్పటకైనా సమస్య పరిష్కరించాలని లేకపోతే మరింత ఉద్యమిస్తామని తెలిపారు.

ఈ దీక్షకు సంఘీభావంగా అనేకమంది భూయజమానులు గృహయజమానులు రైతులు అనేక పార్టీనాయకులు భారీగా హాజరయ్యారు.

సమైక్య ప్రజా రైతు సంక్షేమ సంఘము ఆధ్వర్యంలో జరిగిన నిరాహారదీక్ష లో ఉత్తరాంధ్ర అభివృద్ధి వేదిక ప్రధానకార్యదర్శి ఏ. అజాశర్మ ,సమైక్య ప్రజా రైతు సంక్షేమ సంఘము కార్యదర్శి టి.వి.కృష్ణంరాజు, బి.సూర్యనా రాయణ, పి.సత్యనారాయణ, కె.ఆర్.కె ప్రసాద్, ప్రతాప్,ె ఐ.వెంకటరావు, వామనమూర్తి, ఓ.జనాకి, పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పి.వి.ఎస్. ఎల్.ఎన్.శాస్త్రీ, వై.కె నాయుడు బి.రమణి జేనసేన నాయకులు అలివర్ రాయ్, విజయరామరాజు,సుకుమార్, వై.ఎస్.ర్.కాంగ్రెస్ పార్టీ నాయకులు,అక్రమాని వెంకటరావు,ె ఐ.ఈశ్వరరావు, రాష్ట్ర కూలి సంఘము ఉపాధ్య క్షుడు టి.వర్మ సి.పి.యం నాయకులు బి.ఈశ్వరమ్మ, ఆనంతలక్ష్మి ఐద్వా రాష్ట్ర నాయకులు బి.పద్మ పలు సంఘాలు నాయకులు పాల్గొన్నారు.

# రాముకి ఉత్తమ ప్రతిభ అవార్డు

## ఎమ్మెల్యే చేతుల మీదగా అందజేత

పరవాడ : ఉద్యోగ నిర్వహణ లో ఉత్తమ ప్రతిభను కనబరిచిన పిఆర్ వర్క్ ఇన్ స్పెక్టర్ రాముకిగణాతంత్ర దినోత్సవంనాడు స్థానికశాసనసభ్యులు బండారు సత్యనారాయణమూర్తి చేతులు మీదుగా అవార్డ్ అందుకున్నారు.

ఈకార్యక్రమంలోజిల్లా ప్రాదేశికసభ్యులు పైలజగన్నాదరావు, ఎంపిపి మాసవరపు అప్పలనాయుడు, అటవీశాఖడైరక్టర్ మాదంశెట్టినీలబాబు, జన్మభూమి కమిటిమెంబర్ రెడ్డిశ్రీనువాసురావు,ఎమ్డిఒ కరుణాకుమారి, ఇఒఆర్ డి



హేమసుందర్ తథితర్లుపోల్గోన్నారు.

# కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ భవానికి అవార్డు



నర్సీపట్నం : కేజీబీవీ ప్రత్యేక అధికారుల పనితీరు విభాగంలో నర్సీపట్నం కేజీబీవీ ప్రత్యేక అధికారిని కె. భవానికి సర్వ శిక్ష అభియాన్ ప్రాజెక్టు డైరెక్టర్ గణతంత్ర దినోత్సవ సందర్భంగా అవార్డుతో పురస్కరించారు. పదో తరగతి ఉత్తీర్ణత శాతం ఐఐటి సీట్లు సాధించడం, క్రీడల్లో ప్రతిభ వంటి విభాగాల నుండి వీరిని ఎంపిక చేయడం జరిగింది. అనంతగిరి కేజీబీవీ ప్రత్యేక అధికారికి కూడా ఇదే విభాగంలో అవార్డును అందజేశారు. మండల నాయకులు, అధికారులు, పాఠశాల సిబ్బంది, తదితరులు అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అవార్డుతో తన బాధ్యత మరింత పెరిగిందన్నారు. మరింత నాణ్యమైన సేవలు అందించేందుకు కృషి చేస్తానన్నారు.

# రెయిలింగ్ పనులకు శంకుస్థాపన



కంచరపాలెం: వార్డు ప్రజల సమస్యల పరిష్కారానికై ఎల్లప్పుడూ తాను ముందుంటానని రాష్ట్ర గొర్రెల, మేకల ఫెడరేషన్ డైరెక్టర్ మరియు 37వ వార్డు తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గంకల అప్పారావు పేర్కొన్నారు. సోమవారం 37వ వార్డు పర్యటనలో భాగంగా అక్కడి ప్రజలు ఇదివరకు విన్నవించిన రీతిలో వార్డు కొండమీద ఉండడంతో ప్రజలు తమ తమ ఇళ్లకు వెళ్లడానికి ఇబ్బందికరంగా ఉంది కావున మెట్ల మార్గాన్ని నిర్మించమని కోరడంతో ఈ విషయాన్ని ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు దృష్టికి తీసుకువెళ్లడం జరిగింది. సోమవారం ఎమ్మెల్యే ఆధ్వర్యంలో మెట్ల మార్గానికి పక్కగా రైలింగ్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయడం జరిగింది. ఇందుకు ఎమ్మెల్యే పెనుమత్స విష్ణుకుమార్ రాజు మరియు గంకల అప్పారావుకు వార్డు ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు.

# కెజిబివి ఉద్యోగుల అపరిష్కృత సమస్యలు పరిష్కరించాలి

## విద్యాలయ సిబ్బంది జెఎసి డిమాండ్



విశాఖ సిటీః విశాఖ జిల్లా కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయములో 700 మంది టీచింగ్, నాన్‌టీచింగ్ సిబ్బంది పనిచేస్తున్నారు. వీరి సమస్యలు అపరిష్కృతంగా ఉన్నాయి. సిబ్బందికి సాధారణ సెలవులు సక్రమంగా అమలు చేయడం లేదు. నాన్ టీచింగ్ స్టాఫ్‌కు పి.ఎఫ్, ఇ.ఎస్.ఐ కొరకు జీతం నుండి కోత విధిస్తున్నారు. వీటి వివరణలు ఇవ్వడం లేదు. గత 18 నెలలుగా ఇ.ఎస్.ఐ కొరకు మా వేతనం నుండి కోత విధించారు. నేటికీ ఇ.ఎస్.ఐ కార్డులు ఇవ్వలేదు. కావున క్రింది సమస్యల పరిష్కారానికి తగు చర్యలు చేపట్టవలసిందిగా తమరిని కోరుచున్నాము. బకాయి జీతాలు చెల్లించాలి. ప్రతీ నెల జీతాలు మొదటివారంలోనే ఇవ్వాలి. సాధారణ సెలవులు, ఆప్షనల్ మరియు స్థానిక సెలవులు వర్తింపజేయాలి. ఇప్పటివరకు కోత విధించిన పి.ఎఫ్ వివరాలు ఇవ్వాలి. ఇ.ఎస్.ఐ కార్డులు మంజూరు చేయాలి. ఉద్యోగ భద్రత కల్పించాలి. హెచ్.ఆర్. పాలసీ అమలు, పర్మినెంట్ చేయాలి. వేతనంతో కూడిన ఆరునెలలు ప్రసూతి సెలవులు ఇవ్వాలి. ఉద్యోగుల ఆరోగ్య పాలసీ అమలు చేయాలి. గెస్ట్ టీచర్లను కాంట్రాక్టు టీచర్లుగా మార్చాలని కస్తూరిబా గాంధీ టీచింగ్, మరియు నాన్ టీచింగ్ సిబ్బంది డిమాండ్ చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో సుధా, సుజాత, జానకమ్మ తదితరులు పాల్గొన్నారు.

## కొణతాల ఆధ్వర్యంలో

# జనసేనలో పలువురి చేరిక

అనకాపల్లి : అనకాపల్లి మండలం మారేడుపూడి పంచాయతీ పరిధిలోని గండివానిపాలెం గ్రామానికి చెందిన పలువురు యువకులు జనసేన పార్టీ నియోజకవర్గ నాయకులు కొణతాల సీతారాం ఆధ్వర్యంలో జనసేన పార్టీలో చేరారు. వారందరికీ సీతారాం పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పవన్ కళ్యాణ్ ముఖ్యమంత్రి కావాలనే లక్ష్యంతో ప్రతి ఒక్కరూ క ృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు షేక్ ఉమర్, దాడి బుజ్జి, కాంద్రేగుల సునీల్, సురభి హరీష్, మళ్ల రాజా తదితరులు పాల్గొన్నారు.

# మళ్లీ మోసపూరిత హామీలే..

## నిన్ను నమ్మం బాబు .. రావాలి జగన్ - కావాలి జగన్

## విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె.రాజు




నర్సీపట్నం: సోమవారం ఉదయం 39వ వార్డు అంబేద్కర్ కోలనిలో, వార్డు అధ్యక్షులు పప్పల సునీత ఆధ్వర్యంలో 265, 269, 270, బూత్‌లలో నిన్ను నమ్మం బాబు మరియు రావాలి జగన్ - కావాలి జగన్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె.రాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా కె.కె రాజు మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నాలుగున్నరేళ్ళలో ఇచ్చిన హామీలు గాలికొదిలేసి ఈ ఎన్నికల వేళ మళ్ళీ మోసపూరిత హామీలు ఇస్తున్న ఈ చంద్రబాబును నమ్మవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో 39వ వార్డు అధ్యక్షురాలు పప్పల సునీత, రేయి వెంకటరమణ నంభాళ్ళ ఈశ్వర రావు, పైడి శ్రీను, పైడి ప్రతాప్ కృష్ణారావు మాస్టర్ విశ్వనాథ రాజు, వెంకట్, శ్రీను, టి. రత్నం, మాలతి, శరత్, కిరణ్ రాజు, తుళ్ళి చంద్రశేఖర్, ఆళ్ళ శివ గణేష్, పి.మధు లత నాయుడు, బొడ్డేటి నాగు, కట్టుమూరి సతీష్, బి.వై. రావు, సాడి పద్మారెడ్డి, వై. సిద్దార్థ రాజు, షేఖ్ బాబ్జీ, రామలక్ష్మి, ఫ్కె. చిన్నా, జి.జ్యోతి, బి.గోవింద్, వి.రాంబాబు, యస్.సురేశ్ కుమార్, యస్.ఎ.స్వామి, పి.పద్మ తదితరులు పాల్గొన్నారు.

# నేటి ప్రేరణలే రేపటి ఆవిష్కరణ

## నేటినుండి 3రోజుల పాటు విద్యావైజ్ఞానిక ప్రదర్శన

విశాఖపట్నంః నేటి ప్రేరణలే రేపటి ఆవిష్కరణ అనే దృక్కోణంతో 29వ తేదీ 31 వరకు జూబ్లీ హై స్కూల్ సెంట్ మేరీస్ బిఈడి కాలేజ్ జ్ఞానాపురం, విశాఖపట్నం నందు 3 రోజులపాటు జిల్లా స్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శన జరగనున్నదని ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు తెలిపారు. ఈ ప్రదర్శనలో శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం జిల్లాల నుండి విద్యార్థులు, ఉపాధ్యాయులు హాజరగుదురన్నారు. 29వ తేదీ ఉదయం రాష్ట్ర మానవ వనరుల శాఖా మంత్రి గంటా శ్రీనివాసరావు ప్రారంభోత్సవం చేయనున్నారు. ఈ ప్రారంభ ేవేడుకలకు ,జిల్లాలో గల ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు హాజరవుతారు. ఈ ప్రదర్శన నిమిత్తం జిల్లా కలెక్టర్ కాటమనేని భాస్కర్ అధ్యక్షతన, జిల్లా విద్యాశాఖాధికారి, ఉప విద్యాశాఖాధికారులు, ప్రధానోపాధ్యాయులను, ఉపాధ్యాయులతో సుమారు 15 కమిటీలను ఏర్పాటు చేయడమైనది. విశాఖపట్నం నుండి 436, శ్రీకాకుళం నుండి 71, విజయనగరం నుండి 50 ప్రాజెక్టులతో సుమారు 557 మంది విద్యార్థులు, 557 మంది ఉపాధ్యాయులు హాజరగుదురు. ఈ ప్రదర్శనకు హాజరైన విద్యార్థులు 29వ తేదీ ఉదయం ఆరు గంటలకి ప్రదర్శన వేదిక వద్దకు చేరుకుని రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి. అనంతరం తమకు కేటాయించిన గదిలో నమూనాలు ఉంచి ప్రదర్శనకు సిద్ధంగా ఉంచాలన్నారు. బాల బాలికలకు, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులకు, వసతి భోజన సౌకర్యము కల్పించబడినవని తెలిపారు. ప్రారంభోత్సవ కార్యక్రమానంతరం జడ్జిమెంట్ మొదలవుతుంది. ఇన్‌స్పైర్ అవార్డుకు ఎంపిక అయి బ్యాంక్‌లో పది వేల రూపాయలు డిపాజిట్ కానీ విద్యార్థులు కూడా తమ నమూనాలను తప్పనిసరిగా ప్రదర్శించాలి. ప్రదర్శన జరిగే మూడు రోజుల్లోనూ, విద్యార్థులకు డిబేట్, ఎస్సే రైటింగ్, క్విజ్ పోటీలు నిర్వహించబడునని యాజమాన్యం తెలిపింది. ఇతర వివరాలకు కె. ప్రసాద్, విశాఖపట్నం. 9885295148ను సంప్రదించగలవలసిందిగా తెలిపారు.

# ఘనంగా నవజీవన్ కాలేజ్ వార్షికోత్సవము




భీమునిపట్నం : భీమిలి మండలం దొరతోట లో వున్న నవజీవన్ హై స్కూల్ మరియు జూనియర్ కాలేజి లో ముప్పయి నాలు గవ వార్షికోత్సవము ఘనంగా జరిగింది.ఈ కార్య క్రమానికి సి.ఓ టి ఆర్ అద్యక్షులు జాన్సన్ పి.టైటస్, హాజరు అయ్యారు. అయన మాట్లాడు తూ విద్యార్థిని, విద్యార్డులు బాగా చదువు కొని భవిష్యత్ లో ఎంతో ఉన్నత మైన స్థితికి చేరుకోవాలని కోరారు,అనంతరం ఆటల పోటిల్లో గెలుపొందిన వారికీ బహుమతులు అందజే సారు. విద్యార్థులు చేసిన నృత్యాలు పాటలు ఆహుతులను అలరించాయి.ఈ కార్యక్రమం లో సి.ఓ టి ఆర్ కార్యదర్శి హెలెన్ పి.టైటస్, సి ఇ ఓ లియా ఎలిజిబెత్ , స్కూల్ ప్రిన్సిపాల్ టి.ప్రకాష్, ఉపాద్యాయులు విద్యార్డుల తలిదండ్రులు పాల్గొన్నారు.

## బడుగు బలహీన వర్గాలకు

# శాశ్వత గృహకల్పనే ధ్యేయం

- 32 వేల కోట్ల ఖర్చుతో 20 లక్ష 18 వేల గృహాలు
- ఎన్టీఆర్ భరోసా పింఛను పెంపు
- రాష్ట్ర గృహనిర్మాణ శాఖ మంత్రి శ్రీనివాసులు

భీమునిపట్నం : గత నాలుగున్నరేళ్లలో రాష్ట్రంలో 32 వేల కోట్ల ఖర్చుతో 20 లక్ష 18 వేల గృహ నిర్మాణాలు చేపట్టామని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి కాలువ శ్రీనివాసులు తెలిపారు. సోమవారం రాష్ట్ర మానవ అభివృద్ధి శాఖ మంత్రి గంటా శ్రీనివాసరావుతో కలసి భీమిలి నియోజకవర్గ పరిధిలో ఓజోన్ వ్యాలీ, సైబర్ వ్యాలీల్లో రూ.14.84 కోట్లతో నిర్మించిన 352 ఎన్టీఆర్ ప్రత్యేక గృహ సముదాయాలకు ప్రారంభోత్సవం మరియు రూ.3 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న గృహనిర్మాణ శాఖ జిల్లా కార్యాలయానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి కాల్వ శ్రీనివాసులు మాట్లాడుతూ రాష్ట్రంలోని బడుగు బలహీన వర్గాలకు శాశ్వత గృహ వసతి కల్పించాలని లక్ష్యంతో ప్రభుత్వం కోట్లాది రూపాయలు వెచ్చిస్తూ పెద్ద ఎత్తున గృహ నిర్మాణాలను చేస్తున్నట్లు తెలిపారు. ప్రక్క తెలంగాణ రాష్ట్రంలో గత నాలుగున్నర ఏళ్లలో కేవలం 14 వేల గృహాలు మాత్రం నిర్మించడం జరిగిందన్నారు. రాష్ట్రం లోటు బడ్జెట్ సమస్యలు ఎదుర్కొంటున్నకి ఇంత పెద్ద ఎత్తున గృహాలను నిర్మిస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఎన్టీఆర్ భరోసాగా వృద్ధులకు, వితంతువులకు, వికలాంగులకులకు ఇస్తున్న రూ.200/- ల పిఛన్ను రూ. 2000/-లకు పెంచిన ఘనత తమ ప్రభుత్వానిది అన్నారు. పసుపు- కుంఖమగా ప్రతి డ్వాక్రా హిళా బ్యాంకు ఖాతాకు రూ.10 వేలు జమ చేస్తున్నామన్నారు. 96 లక్షల మంది డ్వాక్రా మహిళలకు సెల్ ఫోన్లు పంపిణీ చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్రం లో ని బడుగు బలహీనవర్గాల సంక్షేమాన్ని కాంక్షిస్తూ ఏడాదికి 65 వేల కోట్ల రూపాయలు వెచ్చిస్తూ 111 సంక్షేమ పథకాలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్నట్లు తెలిపారు. చంద్రన్న బీమా, చంద్రన్న పెళ్లి కానుక, చంద్రన్న యువ నేస్తం తదితర వినూత్న పథకాలను అమలు చేస్తూ దేశానికే ఆదర్శంగా రాష్ట్రాన్ని తీర్చి దిద్దుతున్నట్లు తెలిపారు. గత



నాలుగున్నరేళ్లలో విశాఖ జిల్లాలో రూ.6,893 కోట్లు వెచ్చిస్తూ ఒక లక్షా 93 వేల 503 గృహ నిర్మాణాలు చేపట్టడం జరిగిందన్నారు. ఇందులో 26 వేల 403 గృహాలను ఒక్క భీమిలి నియోజకవర్గంలోనే నిర్మిస్తున్నట్లు మంత్రి తెలిపారు. రూ.2,700 కోట్ల అంచనా వ్యయంతో పలు అభివృద్ధి పనులను భీమిలి నియోజకవర్గంలో చేపట్టామన్నారు. వి ఎం ఆర్ డి ఏ సెక్రటరీ శ్రీనివాస్, జిల్లా గర్ గృహ నిర్మాణ శాఖ పీడీ ప్రసాద్, డ్వాక్రా సంఘాల మహిళలు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# విజయభాను

## సంపాదకీయం

### దేశాధ్యక్షుని నియంతృత్వం

లాటిన్ అమెరికా దేశమైన వెనెజులా సంక్షోభం తీవ్రస్థాయికి చేరుకున్నది. దేశాధ్యక్షుడు మదురోను కూలదోయడానికి అమెరికా బహిరంగంగా ప్రయత్నిస్తున్నది. ప్రతిపక్ష నాయకుడు జువాన్ గాయిడో తనకు తానే దేశాధ్యక్షుడిగా ప్రకటించుకున్నాడు. తాను తాత్కాలిక అధ్యక్షుడినేనని, వెంటనే నిష్పక్షపాత ఎన్నికలు జరుపుతానని ప్రకటించినప్పటికీ, అక్కడి ప్రభుత్వాన్ని కూలదోయడానికి అమెరికా పన్నిన ఎత్తుగడలో ఇదొక భాగమని స్పష్టమవుతూనే ఉన్న ది. గాయిడో అధ్యక్షుడిగా ప్రకటించుకున్న వెంటనే అమెరికా అతడికి మద్దతు తెలిపింది. సైన్యం తిరుగుబాటు చేసి కొత్త అధ్యక్షుడిగా ప్రకటించుకున్న గాయిడోకు మద్దతు ఇవ్వాలని అమెరికా పిలుపు ఇచ్చింది. కెనెడా యూరప్ దేశాలు, లాటిన్ అమెరికాలోని అమెరికా అనుకూల ప్రభుత్వాలు కూడా గాయిడోకు మద్దతు ప్రకటించాయి. మరోవైపు అదే ప్రాంతంలోని క్యూబా, మెక్సి కో, బొలివియా వెనెజులా నాయకులు మదురోకు మద్దతు ప్రకటించారు. రష్యా, టర్కీ కూడా అమెరికా చర్యలను తీవ్రంగా ఖండించాయి. ప్రచ్ఛన్న యుద్ధకాలంలో జరిగినట్టుగా ప్రపంచమంతా రెండు శిబిరాలుగా చీలినట్టయింది. మదురో ప్రభుత్వాన్ని కూలదోయాలని పిలుపు ఇచ్చిన అమెరికా వెనెజులాపై మరిన్ని ఆంక్షలు విధిస్తూ, దేశాన్ని మరింత సంక్షోభంలోకి నెట్టాలని ప్రయత్నిస్తున్నది. అవసరమైతే సైనిక జోక్యం కూడా చేసుకుంటామని ట్రంప్ ప్రకటించాడు. సైనిక జోక్యం చేసుకుంటే, మరింత సంక్షోభం తప్పదని రష్యా హెచ్చరించింది. మదురో ప్రభు త్వం అమెరికాతో దౌత్య సంబంధాలు తెగదెంపులు చేసుకున్నట్టు ప్రకటించింది. ఐరాస ఎప్పటి మాదిరిగానే శాంతియుతంగా సమస్యను పరిష్కరించుకోవాలంటూ నామమాత్రపు ప్రకటనలు చేస్తున్నది. వెనెజులా ఒకప్పుడు బాగా బతికిన దేశమే. చమురు, బంగారం ఎగుమతుల వల్ల వచ్చిన ఆదాయంతో ప్రజలకు అనేక సంక్షేమ పథకాల ను అమలుచేసేది. దేశనాయకుడు హ్యూగో చావెజ్ 2013లో మరణించడంతో ఆయన స్థానంలో మదురో అధికారం చేపట్టారు. ఈలో గా చమురు ధరలు తగ్గి ఆర్థిక ఇక్కట్లు మొదలయ్యాయి. అమెరికా కూడా వెనెజులాపై అనేక ఆంక్షలు విధించింది. దేశంలోని బహుళజాతి సంస్థలు దేశాన్ని అస్థిరపరుచడంలో ప్రధాన పాత్ర పోషించాయనే ఆరోపణ కూడా ఉన్నది. ఎగుమతులు దెబ్బతినడంతో, ఆహారం, మం దుల కొరత ఏర్పడ్డది. ద్రవ్యోల్బణం భారీగా పెరిగిపోయింది. కరెన్సీకి విలువ లేకుండా పోయింది. ఒకవైపు దేశంలో అశాంతిని సృష్టించిన అమెరికా మరోవైపు ప్రతిపక్షాలను రెచ్చగొట్టడం మొదలుపెట్టింది. సైన్యాన్ని కూడా రెచ్చగొట్టింది. కానీ సైన్యం పూర్తిగా మదురోకు మద్దతుగా నిలబడ్డది. 2018 ఎన్నికలను ప్రతిపక్షం బహిష్కరించింది. ఎట్లాగూ ఓడిపోతామని తెలిసినందువల్లనే ప్రతిపక్షం ఎన్నికలను బహిష్కరించిందనేది మదురో ఆరోపణ. కానీ అమెరికా, యూరప్ దేశాలు ఎన్నికలు సక్రమంగా జరుగలేదని, మదురో ఎన్నికకు విశ్వసనీయత లేదని అంటున్నాయి. పార్లమెంట్‌లో మాత్రం ప్రతిపక్షాల మెజార్టీ ఉన్నది. కానీ న్యాయస్థానం మదురోకు మద్దతుగా వ్యవహరిస్తూ, చట్టసభను రద్దుచేసి కొత్తగా రాజ్యాంగసభను ఏర్పాటుచేసింది. ఇందులో మదురో మద్దతుదారులే ఎక్కువగా ఉన్నారు. చట్టసభలో ప్రతిపక్షాలు మెజార్టీ సాధించినప్పుడు, ఉభయపక్షాలు కలిసి దేశాన్ని సంక్షోభం నుంచి గట్టెక్కిస్తే బాగుండేది. కానీ బయటి దేశాల మద్దతు గల ప్రతిపక్షాలు దేశాధ్యక్షుడితో ఘర్షణకు దిగాయి. మరోవైపు ఇతరదేశాల జోక్యం వల్ల పరిస్థితి విషమించింది. వెనెజులా సంక్షోభంలో ఉన్న మాట నిజమే. ఆర్థిక సంక్షోభం తీవ్రమైన రాజకీయ, సామాజి క సంక్షోభానికి దారితీసింది. మహామాంద్యంలో ఉన్నప్పుడు అమెరికా, సోవియెట్ యూనియ న్ కుప్పకూలినప్పుడు రష్యా కూడా ఇంతటి సంక్షోభంలో లేవు. దాదాపు ముప్ఫై లక్షల మంది తినడానికి తిండి లేక దేశం విడిచి వలసపోయారని అంచనా. భారీగా నిరసన ప్రదర్శనలు సాగుతున్నాయి. అయితే ప్రభుత్వ వైఫల్యం పట్ల అసంతృప్తిగా ఉన్నప్పటికీ, ప్రతిపక్షాల మీద కూడా ప్రజలకు సానుభూతి లేదు. ప్రతిపక్షాలన్ని కలిసి కూడా తగిన ప్రత్యామ్నాయాన్ని అందించలేకపోతున్నాయి. ప్రచ్ఛన్న యుద్ధ కాలంలో, లాటిన్ అమెరికాలో భూమి పుత్రులు, వామపక్షశక్తు లు అధికారాన్ని చేజిక్కించుకోవడం, అమెరికా ఆ ప్రాంత ప్రభుత్వాలను కూలదోయడం కథకథలుగా విన్నాం. కానీ అమెరికా ఇంకా అహంకారపూరిత వైఖరిని వదులుకోలేదు. లాటిన్ అమెరికా దేశాలను అస్థిరత్వం పాలు చేసి అక్కడి ప్రజలు బతకలేక వలస పోయే దుస్థితిని అనేక రూపాల్లో సృష్టిస్తున్నది. మరోవైపు మెక్సికో సరిహద్దు దగ్గర గోడ కట్టకపోతే లాభంలేదని అమెరికా అధ్యక్షుడు గొడవలు పెట్టుకుంటున్నాడు.

## అంబటి రాయుడి బౌలింగ్‌పై ఐసీసీ వేటు


### అంతర్జాతీయ మ్యాచ్‌ల్లో బౌలింగ్ చేయకుండా నిషేధం



దిల్లీ: భారత ఆటగాడు అంబటి రాయుడి బౌలింగ్‌పై ఐసీసీ నిషేధం విధించింది. అంతర్జాతీయ క్రికెట్‌లో బౌలింగ్ చేయకుండా అతనిపై వేటు వేసింది. రాయుడి బౌలింగ్ అనుమానాస్పదంగా ఉందని ఆరోపణలు వెల్లువెత్తిన నేపథ్యంలో బౌలింగ్ యాక్షన్‌కు సంబంధించిన పరీక్షకు హాజరుకావాల్సిందిగా ఐసీసీ ఆదేశించింది. అయితే నిర్ణీత 14 రోజుల్లో అతను హాజరుకాకపోవడంతో ఐసీసీ చర్యలకు ఉపక్రమించింది.

ఐసీసీ నిబంధనల్లోని 4.2 క్లాజ్ ప్రకారం అంతర్జాతీయ మ్యాచ్‌ల్లో బౌలింగ్ చేయకుండా అతనిపై నిషేధం విధించింది. రాయుడు బౌలింగ్ శైలిని పరిశీలించి.. సక్రమంగానే బౌలింగ్ చేస్తున్నాడని నిర్ధారించే వరకూ ఈ సస్పెన్షన్ కొనసాగుతుందని ఐసీసీ స్పష్టం చేసింది. సిడ్నీలో ఈ నెల 13న ఆస్ట్రేలియాతో జరిగిన తొలి వన్డేలో అంబటి రాయుడి బౌలింగ్ శైలిపై ఫిర్యాదు అందింది. అయితే బీసీసీఐ నిబంధనల ప్రకారం దేశవాళీ క్రికెట్‌లో అతను బౌలింగ్ కొనసాగించే అవకాశముంది.

## ఒకే రాహుల్, ఒకే ప్రియాంక : అమిత్ షా ఎద్దేవా



న్యూఢిల్లీ : భారతీయ జనతా పార్టీ (బీజేపీ) అధ్యక్షుడు అమిత్ షా కాంగ్రెస్ అగ్ర నేతలపై వ్యంగ్యాస్త్రాలు సంధించారు. హిమాచల్ ప్రదేశ్‌లోని ఉణలో సోమవారం జరిగిన ఓ బహిరంగ సభలో మాట్లాడుతూ వన్ ర్యాంక్, వన్ పెన్షన్ కు సంక్షిప్త రూపం ఓఆర్ఓపీకి కొత్త వివరణ ఇచ్చారు. ఓఆర్ఓపీ అంటే ఓన్లీ రాహుల్, ఓన్లీ ప్రియాంక అని చెప్పారు. బీజేపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సైనికులకు వన్ ర్యాంక్, వన్ పెన్షన్‌ను అమలు చేశారని అమిత్ షా చెప్పారు. మోదీ మన జవాన్లకు వన్ ర్యాంక్ వన్ పెన్షన్ ఇస్తే, కాంగ్రెస్ మాత్రం ఓన్లీ రాహుల్, ఓన్లీ ప్రియాంకను ఇచ్చిందని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్ గాంధీ ఇటీవలే ఆయన సోదరి ప్రియాంక గాంధీ వాద్రాను తూర్పు ఉత్తర ప్రదేశ్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా నియమించిన సంగతి తెలిసిందే. రాహుల్, ప్రియాంక వచ్చే నెల 4న కుంభ మేళాలో పాల్గొంటారని, అనంతరం సంయుక్తంగా మీడియాతో మాట్లాడతారని సమాచారం.

## ఎన్నికల వేళ రాహుల్ గాంధీ భారీ హామీ

న్యూఢిల్లీ : సాధారణ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్ గాంధీ ప్రజలకు భారీ హామీ ఇచ్చారు. తాము అధికారంలోకి వస్తే కనీస ఆదాయ హామీ ఇస్తామని తెలిపారు. మునుపటి ప్రభుత్వాలు చేపట్టనటువంటి చర్యను తాము చేపట్టామన్నారు. ప్రతి పేదవాడికి కనీస ఆదాయ హామీ ఇవ్వాలని నిర్ణయించామని తెలిపారు. ఆకలి, పేదరికాలను నిర్మూలించేందుకు తాము ఈ చారిత్రక నిర్ణయం తీసుకున్నామన్నారు. ఛత్తీస్‌గఢ్‌లో ఓ బహిరంగ సభలో మాట్లాడుతూ ఆయన ఈ హామీ ఇచ్చారు. ఈ విషయాన్ని ఆయన ట్వీట్ కూడా చేశారు.

లక్షలాది మంది మన సోదర, సోదరీమణులు పేదరికంతో బాధలు అనుభవిస్తూ ఉంటే, మనం నవ భారతాన్ని నిర్మించలేం. 2019లో అధికారంలోకి వస్తే, పేదరికాన్ని, ఆకలిని నిర్మూలించడానికి ప్రతి పేదవాడికి కనీస ఆదాయ హామీని ఇచ్చేందుకు కాంగ్రెస్ కట్టుబడి ఉంది. ఇది మా దార్శనికత, హామీ అని ట్వీట్‌లో రాహుల్ పేర్కొన్నారు.

## 70 ఏళ్లుగా కళ్లుకాయలు కాస్తున్నాయి: రవిశంకర్ ప్రసాద్

న్యూఢిల్లీ: అయోధ్యలో రామాలయం కేసుపై విచారణను అత్యంత ప్రాధాన్య అంశంగా తీసుకుని, సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని కేంద్ర మంత్రి రవిశంకర్ ప్రసాద్ సుప్రీంకోర్టును కోరారు. రామాలయం కేసు విచారణలో జరుగుతున్న జాప్యంపై సోమవారంనాడు మీడియాతో ఆయన మాట్లాడుతూ, అయోధ్యలో భవ్యమైన రామాలయం నిర్మించాలని దేశ ప్రజలంతా కోరుకుంటున్నారని అన్నారు.

ఒక మంత్రిగా కాకుండా ఒక పౌరుడిగా రామాలయం అంశంపై తాను మాట్లాడుతున్నానని, రామాలయం వివాదం గత 70 ఏళ్లుగా పెండింగ్‌లో ఉందని అన్నారు. అలహాబాద్ హైకోర్టు తీర్పు తర్వాత కూడా కేసు పదేళ్లుగా పెండింగ్‌లో ఉందన్నారు.

కోర్టు సాధ్యమైనంత త్వరగా సమస్యకు పరిష్కారం చూపించాలని పదేపదే తాము కోరుతున్నట్టు రవిశంకర్ ప్రసాద్ చెప్పారు.

## సిద్ధరామయ్యపై కేసు పెట్టండి : జాతీయ మహిళా కమిషన్

న్యూఢిల్లీ : కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి, కాంగ్రెస్ సీనియర్ నేత సిద్ధ రామయ్య బహిరంగ ప్రదేశంలో, పలువురు చూస్తూ ఉండగానే ఓ మహిళ విషయంలో ప్రవర్తించిన తీరుపై తీవ్ర వివాదం రేపింది. ఆయనపై వెంటనే కేసు నమోదు చేసి, చట్టపరంగా తగిన చర్యలు తీసుకోవాలని జాతీయ మహిళా కమిషన్ కర్ణాటక పోలీసులను కోరింది.

మైసూరులో జరిగిన ఓ బహిరంగ కార్యక్రమంలో సిద్ధరామయ్య సహనం కోల్పోయారు. ఆయన ఓ మహిళ పట్ల దురుసుగా ప్రవర్తించినట్లు కనిపిస్తున్న వీడియోను అంతర్జాలంలో చూసినవారంతా మహిళలకు కాంగ్రెస్ ఇచ్చే గౌరవం ఇదేనా? అని ప్రశ్నిస్తున్నారు.

జమీలా అనే మహిళ ఓ గ్రామ నాయకురాలు, కాంగ్రెస్ కార్యకర్త అని తెలుస్తోంది. ఆమె మైసూరులో జరిగిన కార్యక్రమంలో సిద్ధరామయ్యను నిలదీశారు. సిద్ధరామయ్య కుమారుడు డాక్టర్ యతీంద్ర ఎమ్మెల్యేగా గెలిచిన సంగతి తెలిసిందే.

యతీంద్ర ఎమ్మెల్యే అయిన తర్వాత తమకు అందుబాటులో ఉండటం లేదని జమీలా ఆరోపించడంతో సిద్ధరామయ్య తీవ్ర ఆగ్రహానికి గురయ్యారు. ఆమె చేతిలోని మైకును లాక్కున్నారు.

ఆ సమయంలో ఆమె ధరించిన చున్నీ కూడా ఆయన చేతిలోకి వచ్చింది. ఆ తర్వాత కూడా ఆమె వాదిస్తూ ఉండటంతో ఆమెను గట్టిగా గద్దించి, కూర్చోబెట్టేందుకు సిద్ధరామయ్య ప్రయత్నించారు.

దీనికి సంబంధించిన వీడియో ఇంటర్నెట్‌లో వైరల్ అయింది. మహిళల పట్ల కాంగ్రెస్ సంస్కృతి ఇదేనా? అని ప్రశ్నిస్తున్నారు.

మరోవైపు జాతీయ మహిళా కమిషన్ కూడా స్పందించింది. కమిషన్ చైర్‌పర్సన్ రేఖ శర్మ ఓ ట్వీట్‌లో ఈ అంశాన్ని విచారణకు చేపట్టామని పేర్కొన్నారు. ఈ సంఘటనపై క్షుణ్ణంగా దర్యాప్తు జరిపి, చట్టబద్ధంగా చర్యలు తీసుకోవాలని కర్ణాటక పోలీసులకు లేఖ రాస్తామని తెలిపారు.

## కవి సమయం

### 'తెలుగు - వెలుగు'

అందరిని జట్టు కట్టు
అందరిని కట్టు కట్టు
మూకుమ్మడిగ - తెలుగువారంటు
తెలుగుభాష వాడుతుండు
తెలుగుభాష ఫలుకుతుండు
తెలుగుభాష విలువలుంచు
పద్యమైన - గద్యమైన - శతకమైన
కథైన - కవితయైన,
ఎంతో కొంత చదవడం తెలుగువారు సొంతం
కలగ - పులగం ఆంగ్ల పదాలు కలపొద్దు
తెలుగువారింట పుస్తకాలుంటే? సంపదున్నంత.
కొస మెరుగులు వరకు - కోరుకుంటు తెలుగు
ప్రతి కొంప, కొంపకు - అచ్చ తెలుగు తెలుసు
పని పాటులతోను - తెలుగు పాట పాడు - సులువుగ పాటు బాగుచేయు
తెలుగులో మాధుర్యం చిలుకు - బాలలు ఉచ్ఛరణే ముద్దులొలుకు.
విడమరచి తెలుగు ఫలుకు - కలుపుగోరు తెలుపు
భావాలు పుట్ట తెలుగు - తెలుగు భాషకే కలుగు
తెలుగులోనే ఫలుకు - భాష విలువ తెలుపు
ప్రకటనలన్నీ చేయు - తెలుగుభాషలోనే....

...కవితా రచన
మజ్జి శ్యామసుందరరావు
సెల్ నెం: 9290839512

## పంచాంగం

మాసం : పుష్య; తిథి : నవమి రా.7.24; విశాఖ రా.7.53; రా.వ.11.57ల 1.35.

మంగళవారం 29 -01 -2019

**మేషం** : వృత్తి, ఉపాధి పథకాల్లో స్థిరపడతారు. నోరు అదుపులో ఉంచుకోవడం శ్రేయస్కరం. అనుకున్న పని మొదలెట్టే సమయానికి ఆటంకాలు ఎదురవుతాయి. సభ్యత్వాలు, పదవులకు స్వస్తి పలుకుతారు. పెద్దల ఆరోగ్యం క్రమంగా మెరుగుపడుతుంది. వృత్తి వ్యాపారాల్లో మొహమ్మాటాలు తగవు. ఉద్యోగస్తులు, ఉపాధ్యాయులకు ఒత్తిడి, పనిభారం అధికం. మీ సమర్థత వల్ల అధికారులు, సహోద్యోగులకే లాభిస్తుంది. **వృషభం** : పుణ్యక్షేత్రాలు, కొత్త ప్రదేశాలు సందర్శిస్తారు. రుణాలు, చేబదుళ్ల స్వీకరించవలసి వస్తుంది. మీ సంతానం విద్యా, ఉద్యోగ విషయాలపై శ్రద్ధ అవసరం. మీ సంతానం పొందిన వారే తప్పుదారి పట్టించేందుకు యత్నిస్తారు. పత్రికా సిబ్బందికి మార్పులు అను కూలిస్తాయి. పలుకుబడి కలిగిన వ్యక్తులతో పరిచయాలేర్పడతాయి. **మిథునం** : మీ శ్రీమతితో ఉల్లాసంగా గడుపుతారు. పలుకుబడి కలిగిన వ్యక్తులతో పరిచయాలేర్పడతాయి. వృత్తుల వారికి గుర్తింపు, ప్రజాసంబంధాలు బలపడతాయి. శ్రమాధిక్యత, వ్యవ హారాల్లో ప్రతికూలతలు అధికం. మీ ప్రమేయం లేకున్నా మాటపడవలసివస్తుంది. జాగ్రత్త వహించండి. సోదరీ సోదరులతో ఆస్తి పంపకాలను ప్రస్తావిస్తారు. **కర్కాటకం** : దంపతుల మధ్య అనురాగ వాత్సల్యాలు పెంపొందుతాయి. పుణ్య కార్యాలకు సహాయమందిస్తారు. నూతన కాంట్రాక్టులు, లీజు గడువు పొడిగిం పులకు అనుకూలం. ఆశలొదిలేసుకున్న బాకీలు వసూలు కాగలవు. విశ్రాంతి లోపం, అకాల భోజనం వల్ల ఆరోగ్యం మందగిస్తుంది. వ్యాపారాల్లో ఆశించిన లాభాలు గడిస్తారు. **సింహం** : భాగస్వామిక చర్చల్లో కొత్త అంశాలు చోటు చేసుకుంటాయి. రిప్రజెంటేటివ్‌లు టార్గెట్‌ను అధిగమిస్తారు. గృహ నిర్మాణాలకు ప్లాను ఆమోదంతో పాటు రుణాలు మంజూరు కాగలవు. ప్లీడర్లు, ప్లీడరు గుమాస్తా లకు చికాకులు అధికం. పొగడ్తలు, ప్రలోభాలకు దూరంగా ఉండాలి. స్త్రీల ప్రతిభ చాటుకునే అవకాశం వస్తుంది. **కన్య** : వైద్యరంగాల వారు క్లిష్టమైన శస్త్ర చికిత్సలను సమర్థంగా నిర్వహిస్తారు. పెద్దమొత్తం ధన సహాయంలో పునరా లోచన అవసరం. కోర్టు వ్యవహారాలు ఒక కొలిక్కి రాగలవు. ప్రయాణాల లక్ష్యం నెరవేరు తుంది. ఉద్యోగస్తుల ప్రమోషన్‌కు అభ్యంతరా లెదురవుతాయి. **తుల** : వృత్తి వ్యాపారాల్లో ఆటంకాలు, చికాకులు తప్పవు. ఏ పని సక్రమంగా సాగక విసుగు చెందుతారు. యాదృచ్ఛికంగా ఆలయాలను సందర్శిస్తారు. మీ బంధువులను సహాయం అర్థించే బదులు మీరే ప్రత్యామ్నాయం చూసుకోవటం ఉత్తమం. మీ పనులు మందకొడిగా సాగుతాయి. మీ మౌనం వారికి గుణపాఠమవుతుంది. **వృశ్చికం** : కోర్టు వ్యవహారాల్లో ప్లీడర్ల ధోరణి ఆందోళన కలిగిస్తుంది. పుణ్యక్షేత్రాలు, కొత్త ప్రదేశాలు సందర్శిస్తారు. ప్రయాణాల లక్ష్యం నెరవేరకపోవటంతో నిరుత్సాహానికి గురవుతారు. సిమెంటు స్టాకిస్టులు, వ్యాపారులకు మిశ్రమ ఫలితం. ప్రముఖుల ఇంటర్వ్యూ కోసం అధిక సమయం వేచి ఉండాల్సి వస్తుంది. **ధనుస్సు** : అగ్రిమెంటు, రిజిస్ట్రేషన్ల వ్యవహారంలో మెలకువ వహించండి. ఖర్చులు అదుపుకాకపోగామరింత ధన వ్యయం అవుతుంది. మీ శ్రీమతి మీరంటే ప్రత్యేకాభిమానం కలుగుతుంది. సమా వేశానికి ఏర్పాట్లు చేయడంలో ఇబ్బందులు ఎదురవుతాయి. **మకరం** : పాత సమస్యలకు చక్కని పరిష్కార మార్గం గోచరిస్తుంది. ప్రేమికుల ఆలోచనలు పెడదారిపట్టే ఆస్కారం ఉంది. సామాజిక, సేవా కార్యక్రమాల్లో పాల్గొంటారు. ఉద్యోగస్తుల పదోన్నతికి అధికారులు సిఫార్సు చేస్తారు. కొన్ని విలువైన వస్తువులు అనుకోకుండా కొనుగోలు చేస్తారు. **కుంభం** : రహస్యాన్ని దాచలేని మీ బలహీనత ఇబ్బంది కలిగిస్తుంది. స్త్రీలకు పనివారలతో చికాకులు, శ్రమ అధికం. లక్ష్య సాధనకు విద్యార్థులు మరింతగా కృషి చేయాలి. ఉద్యోగస్తులకు ప్రమోషన్, బదిలీ ఉత్తర్వులు అందుతాయి. **మీనం** : ఏజెన్సీలు, లీజు, గడువు పొడిగిం పులకు అనుకూలం. విద్యార్థినిల్లో ఏకాగ్రత, స్థిరత్వం నెలకొంటాయి.



## సంకీర్తన

### శబరిమల పదునెట్టాంబడి

జన్మలన్నింటిలో మానవజన్మను మించింది లేదంటారు. చేసిన తప్పొప్పులకు ప్రాయశ్చిత్తం చేసుకోవాలంటే పద్దెనిమిది సోపానాలను స్పర్శించాలి. అప్పుడే సమస్త పాపాలూ హరించబడతాయి. ఆ సోపానాలే పదు నెట్టాం బడి. 18 మంది ఆధిదేవతలు 18 సోపానాలుగా, పదునెట్టాంబడి పేరుతో 18 మెట్లుగా మారిన అద్భుతం శబరిమలలో మనకు సాక్షాత్కరిస్తుంది. అయ్యప్ప మాల ధరించిన స్వాములు తమ దీక్షకు పరమార్థం సిద్ధించేది పదునెట్టాంబడిని అధిరోహించినప్పుడు మాత్రమేనని నమ్ముతారు. అప్పుడే స్వామివారి దర్శనం, పాపహరణం సాధ్యమవుతుందన్నది వారి విశ్వాసం. అయ్యప్ప స్వామి దీక్ష తీసుకున్న భక్తులు అత్యంత నియమ నిష్ఠలతో శబరిమల చేరుకుంటారు. స్వామివారి సన్నిధానానికి చేరుకోవాలంటే వీళ్లు పదునెట్టాంబడి పేరుతో పిలువబడే 18 మెట్లను ఎక్కవలసి వుంటుంది. ఈ 18 సోపానాలు అత్యంత పవిత్రమైనవిగా, శక్తి మంతమైనవిగా వారు భావిస్తారు. నలభై అడుగుల ఎత్తయిన పీఠాన్ని అయ్యప్ప స్వామి అధిరోహించడం కోసం 18 మంది అధిదేవతలు 18 సోపానాలుగా మారారని పురాణాలు చెబుతున్నాయి. ఆ 18 మంది దేవతలు ఛండిక, అన్నపూర్ణ, భద్రకాళి, భైరవి, సుబ్రహ్మణ్యేశ్వర, గంధర్వ, కార్తవీర్య, తృషనా భాయ, శృతి బేధక, కటు శబ్దక, యుడుంబు, భేతాళ, హరిప్రియ, కర్ణ పిశాచి, పుళిందిని, రేణుక, ప్రదీపిక, ప్రత్యంగిరాలుగా పిలుస్తారు. మాలధారణ చేయని వారికి ఈ మెట్ల మీదుగా ప్రవేశం వుండదు. మండల దీక్ష తీసుకుని ఇరుముడి కలిగిన భక్తులకు మాత్రమే ఈ సోపానాల మీదుగా స్వామి సన్నిధానానికి రావాలన్నది నియమం.

18మెట్లలోఒక్కోమెట్టుకు ఒక్కో విశిష్టత ఉంటుంది. ఈ మెట్లు గ్రానైట్‌తో నిర్మించినా 1985లో పంచలోహాలతో తాపడం చేశారు. వీటిని పరశురాముడు నిర్మించాడని చెప్తారు.

అష్టదిక్పాలకులు ఎనిమిది మంది (ఇంద్రుడు, అగ్ని, యముడు, నైరుతి, వరుణుడు, వాయువు, కుబేరుడు, ఈశాన్యుడు), రెండు యోగములు (కర్మ యోగం, జ్ఞానయోగం), తరువాతవి విద్య, అవిద్య, జ్ఞానం, అజ్ఞానికి రూపాలుగా కూడా ఈ మెట్లను చెప్తారు. ఈ ఆలయంలో స్వామి కొలువైన సందర్భంగా మృదంగ, భేరి, కాహళ, దుందుభి, తుంబురు, మర్దల, వీణ, వేణు, నూపుర, మట్టుక, డిండిమ, ఢమరుక, ఢంక, దవళ, శంఖ, పటహ, జజ్జరి, జంత్ర అనే 18 వాయిద్యాలను మ్రోగించారట. ఈ మెట్లను పూజించడాన్నే పడిపూజ అని అంటారు.

అయ్యప్ప స్వామి పుట్టుక: ముక్కోటి హిందూ దేవతలలో అయ్యప్ప స్వామి ఒకరు.

ఈయనను హరిహర సుతుడని, ధర్మశాస్త, మణికంతుడని కూడా పిలుస్తారు. శివుడు, విష్ణువుల సంగమం వల్ల పుట్టాడు, కనుక ఈ పేరు వచ్చిందని తెలుస్తోంది. అయ్య= విష్ణువు, అప్ప = శివుడు అని అర్థం. క్షీరసాగర మధనం అనంతరం విష్ణువు మోహినిగా అవతరించి దేవతలకు, రాక్షసులకు అమృతం పంచడానికి పూనుకుంటాడు. ఈ క్రమంలోనే అదే రూపంలో విహరిస్తున్న మోహిని పట్ల శివుడు ఆకర్షితుడవుతాడు.

అలా శివకేశవుల తేజస్సుతోనే అయ్యప్ప జన్మించాడన్నది పురాణ కథనం. మహిషి అనే రాక్షసిని సంహరించడం కోసం అయ్యప్పకు వీరిద్దరికీ జన్మించాడన్నది ఆయన పుట్టుకలో ఉన్న రహస్యం. ఆ రాక్షసిని చంపి అయ్యప్ప శబరిమలైలో వెలిశాడంటారు. దీక్షా, నియమాలు: భక్తులు కార్తీకమాసం నుండి దాదాపు మార్గశిర, పుష్య మాసాల వరకూ కఠినమైన నియమాలను ఆచరిస్తారు. ఐహికమైన సౌఖ్యాలను త్యజించడం,




## రాష్ట్ర బంద్‌కు కాంగ్రెస్ మద్దతు

విజయనగరం: ప్రత్యేక హెూదా సాధన సమితి ఆధ్వర్యంలో ఫిబ్రవరి ఒకటవ తేదీన జరగనున్న రాష్ట్రబంద్‌కు జిల్లా కాంగ్రెస్ పార్టీ సంఘీభావం తెలుపుతున్నాదని, జిల్లా పార్టీ అధ్యక్షులు యడ్ల ఆదిరాజు తెలిపారు. పార్టీ కార్యకర్తలు, సానుబూతిపరులు, ప్రజలు బంద్‌లో పాల్గొని జయప్రదం చేయాలని ఒక ప్రకటనలో కోరారు.

## నేడు పోలిపల్లెమ్మ తీర్థం

చీడికాడ : మండలంలోని విజయరామరాజు పేట గ్రామంలో మంగళవారం శ్రీ పోలిపల్లెమ్మ తీర్థ మహోత్సవం అత్యంత ఘనంగా నిర్వహించనున్నట్లు ఉత్సవ కమిటీ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతీ ఏడాది జనవరి నెలాఖరున ఆఖరి మంగళవారం నిర్వహించు అమ్మవారి తీర్థ మహోత్సవాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహించడంలో భాగంగా పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేసినట్లు నిర్వాహకులు వివరించారు. రాత్రికి భారీ సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు.

## ఆర్టీసీ కార్మికుల దీక్షకు జనసేన మద్దతు



అనకాపల్లి : తమ డిమాండ్ల సాధన కోసం పట్టణంలోని ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద సోమవారం ఆర్టీసీ కార్మికులు నిర్వహించిన దీక్షకు జనసేన పార్టీ నియోజకవర్గ నాయకులు కొణతాల సీతారాం సూచన మేరకు జనసేన నాయకులు సంఘీభావం తెలిపారు.

ఈ సందర్భంగా పార్టీ నాయకులు దాడి బుజ్జి, షేక్ ఉమర్ తదితరులు కార్మికులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్మిక హక్కుల సాధన కోసం జనసేన పార్టీ మద్దతు ఎప్పుడూ ఉంటుందని చెప్పారు. కార్మికులకు ఎలాంటి అవసరం వచ్చినా అవసరమైన సాయం అందించేందుకు జనసేన సీతారాం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటా రని ఈ సందర్భంగా వారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు పాము పైడిరాజు, గల్లా వినోద్, నిమ్మదల సురేష్ రంగా, రాజనాల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మీ నరసమ్మ దేవత పండుగ సందర్భంగా
## సుజాతనగర్ జంక్షన్‌లో టీ కార్యక్రమం



పరవాడ: సుజాతనగర్ జంక్షన్‌లో లక్ష్మీ నరసమ్మ దేవత పండుగ సందర్భంగా సోమవారము టీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ గుర్తు గాజు గ్లాసును ప్రజల్లోకి తీసుకు వెళ్లడం జరిగింది. ఈ కార్యక్రమం లోజనసేన పార్టీ ముఖ్య అతిథులు గుంటూరు వెంకట నరసింహారావు, ఎస్ ప్రకాష్, మోటూరు సన్యాసినాయుడ, బి శ్రీనివాస రావు, బి సతీష్ ,శ్రీకాంత్ నరేష్ కొండల రావు ,మధు శివ తదితరులు పాల్గొన్నారు.

## పేదరికం లేని సమాజ స్థాపనే ప్రభుత్వ లక్ష్యం

### - లైన్ కొత్తూరు గ్రామంలో రూ.2.88 కోట్లతో నిర్మించిన 60 గృహాలు ప్రారంభం
### -రాష్ట్ర గృహనిర్మాణ శాఖ మంత్రి కాలువ శ్రీనివాసులు



విశాఖపట్నం, జనవరి 28: పేదరికం లేని సమాజ స్థాపనే తమ ప్రభుత్వలక్ష్యం అని రాష్ట్ర గృహనిర్మాణ శాఖ మంత్రి కాలువ శ్రీనివాసులు అన్నారు. యలమంచిలి నియోజకవర్గం ఎలమంచిలి మండలం లైన్ కొత్తూరు గ్రామంలో రూ.2.88 కోట్లతో నిర్మించిన 60 గృహాలను సోమవారం మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేదలకు శాశ్వత గృహ కల్పించేందుకు ప్రభుత్వంతో పాటు ప్రైవేటు సంస్థ కాంటినెంటల్ కాఫీ కంపెనీ ముందుకు రావడం ఎంతో అభినందనీయమన్నారు. ఈ గృహాల నిర్మాణంలో అయిన ఖర్చులో సగం నిధులను కాంటినెంట్ కాఫీ కంపెనీ సమకూర్చినదని మంత్రి తెలిపారు. దీన్ని స్ఫూర్తిగా తీసుకొని మరి కొన్ని ప్రైవేట్ కంపెనీలుముందుకు రావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. గృహ నిర్మాణ సంస్థ ఎండి కాంతిలాల్ దండే, కాంటినెంట్ కాఫీ కంపెనీ ఎండి చల్ల రాజేంద్రప్రసాద్, అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు, జిల్లా పరిషత్ చైర్పర్సన్ లాలం భవాని భాస్కర్, శాసనమండలి సభ్యులు పప్పల చలపతిరావు, ఎలమంచిలి శాసనసభ్యులు పంచకర్ల రమేష్ బాబు, జిల్లా గృహ నిర్మాణ శాఖ పీడీ ప్రసాద్, గృహ లబ్ధిదారులు పెద్ద ఎత్తున ఈ కార్యక్రంలో పాల్గొన్నారు.

## మండలస్థాయి అధికారులందరూ
## విధి నిర్వహణలో స్పష్టతతో పనిచేయాలి

### జిల్లా కలెక్టర్ కాటంనేని భాస్కర్



విశాఖపట్నం : తహశీల్దారులు, ఎంపీడీవోలు, ఇఓపిఆర్‌డి తదితర మండల స్థాయి అధికారులందరూ విధి నిర్వహణలో స్పష్టతతో పని చేయాలని జిల్లా కలెక్టర్ కె.భాస్కర్ సూచించారు. సోమవారం కలెక్టర్ మీ కోసం, మీ సేవ, కోర్టు కేసులు, అంగన్‌వాడీ కేంద్రాలు, సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ కేంద్రాల ఏర్పాటు తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పెండింగ్ కోర్టు కేసుల పరిష్కారానికి గాను తహశీల్దార్‌లు, జిల్లా అధికారులు శ్రద్ధ వహించాలన్నారు.

మీ కోసం గ్రీవెన్స్ పిటిషన్స్ ఎప్పటికప్పుడు పరిష్కరించి ఆన్‌లైన్‌లో పోస్టు చేసి క్లియర్ గావించాలన్నారు. తహశీల్ధారులు, ఎంపీడీవోలు అందరూ వెబ్‌సైట్‌లో గ్రీవెన్స్ ఎలా తెరవాలి, వాటిని ఎలా రిడ్రెస్సల్ కావించాలో తప్పనిసరిగా తెలుసుకోవాలన్నారు. లేనిచో శిక్షణ పొందాలన్నారు. అంగన్‌వాడీ భవనాలు, సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంటు కేంద్రాలు ఏర్పాటుకు డిపిఓ, పిఓ, ఐసిడిఎస్‌లు ప్రణాళిక ప్రకారము చర్యలు తీసుకోవాలన్నారు. భవనాలకు అవసరమైన భూములు కేటాయించడం జరుగు తుందన్నారు. ఈ సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ జి.సృజన, జెసి-2 డా.సిరి, పలువురు జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## అర్హులందరికీ సొంతగృహాలు

### - దశలవారీగా ఇళ్ల కేటాయింపు
### - ఆందోళన చెందవద్దు - యుద్ధప్రాతిపదికన గృహనిర్మాణ పనులు జరుగుతున్నాయి
### ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్



విశాఖపట్నం : విశాఖదక్షిణంలోని..అరులైన నిరుపేదలకు సొంతగృహాలు అందజేస్తామని.. ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ వెల్లడించారు. ఇప్పటికే చాలామందికి గృ 'హాలు అందజేయడం జరిగిందన్నారు. మిగిలిన వారికీ కూడా దశల వారీగా ఇల్లు అందజేయడం జరుగుతుందన్నారు. ఇల్లకోసం ఎవ్వరూ ఆందోళన చెందవద్దని కోరారు. ఇళ్లనిర్మాణాలు శరవేగంగా జరుగుతున్నా యన్నారు. పేదలకు ఇల్లు అందించడం కోసం ప్రభుత్వం యుద్ధప్రాతిపదిక ఇల్లనునిర్మి స్తుందన్నారు. ఈ రోజు నిర్వహించిన డయల్ యువర్ ఎమ్మెల్యేకు 53 వినతులు వచ్చాయి. ఎక్కువ మంది ప్రజల ఇల్ల కోసం అడిగారు. దీనికి వెంటనే ఆయన స్పందించారు. గతంలో ఎన్నడూలేని స్థాయిలో పేదలకుగృహాలు అందిస్తున్నామన్నారు. అర్హులందరికీ ఇల్లు అందించడం కోసం ప్రభుత్వం భారీసంఖ్యలో ఇల్లనిర్మాణాలు చేపడుతుందన్నారు. వేసవిలో తాగునీటి ఇబ్బందుల్లేకుండా చేయడం కోసం ముందస్తు ప్రణాళికలులు చేస్తున్నట్లు తెలిపారు. వీధిదీపాలసమస్యలను వెంటనే పరిష్కరిస్తామన్నారు. భూగర్భ విద్యుత్ కేబుల్ ఏర్పాటు పనులు శరవేగంగా జరుగుతున్నాయి. దక్షిణంలో అభివృద్ధి పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తున్నామన్నారు. ఏపిడి నాగమణి, పుణ్యవతి అధికారులు పాల్గొన్నారు.

## పలియేటివ్ కేర్‌పై గీతం దంత కళాశాల వర్క్‌షాప్

సాగర్‌నగర్: వైద్య రంగంలో సమర్ధవంతమైన చికిత్సను అందించడానికి పలియేటివ్ కేర్ నిపుణుల అవసరం ఎంతైనా ఉందని పల్లియం ఇండియ సంస్థ వ్యవస్థాపకుడు పద్మశ్రీ అవార్డు గ్రహితా డాక్టర్ ఎమ్.ఆర్ రాజ్‌గోపాల్ పేర్కొన్నారు. స్నేహసంధ్య ఎజ్‌కేర్ పౌండేషన్, పల్లియం ఇండియా సంయుక్తంగా గీతం దంత వైద్య కళాశాల ఆస్పత్రిలో సోమవారం నిర్వహించిన వర్క్‌షాప్‌లో ఆయన పాల్గొన్నారు.

కేన్సర్ వంటి వ్యాధుల బారిన పడి చికిత్స పొందుతూ అదేసమయంలో మనోవ్యాధితో వత్తిడికి గురయ్యేవారికి పలియేటివ్ కేర్ అవసరం అన్నారు.

గీతం ఇన్‌ఛార్జి వైస్‌ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.శివరామకృష్ణ మాట్లాడుతూ ఉమ్మడి కుటుంబాలు మాయం అయి వృద్ధాప్యంలో ఉన్నవారికి సరైన కుటుంబ సహయం లేక మానసిక వత్తిడి పెరుగుతుందన్నారు. శారీరక రుగ్మతలుకు తోడు మనోవ్యాధికి గురౌతున్నవారు పలియేటివ్ కేర్‌తో స్వస్థత పొందుతారన్నారు. గీతం ఉపాధ్యక్షలు ప్రొఫెసర్ ఎమ్.గంగాధరరావు మాట్లాడుతూ ఏటా ఈ తరహ వర్క్‌షాప్‌ను నిర్వహించాలని సూచించారు.గీతం దంత వైద్య కళాశాల ఆస్పత్రి ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.గంగాధర ప్రసాద్ మాట్లాడుతూ వైద్య విద్యార్ధులు తప్పనిసరిగా పలియేటివ్ కేర్ శిక్షణ పొందాలని సూచించారు. కార్యక్రమంలో స్నేహసంధ్య ఎజ్‌కేర్ పౌండేషన్ ట్రస్టి డాక్టర్ ఎం.ఎస్.రాజు, గీతం దంత వైద్య కళాశాల వైస్ ప్రిన్సిపాల్స్ డాక్టర్ వై.రవిశంకర్, డాక్టర్ కె.వి.ప్రభాకరరావు, డాక్టర్ వై.పవన్ కూమార్ తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ గ్రీవెన్సుకు 15 పిర్యాదులు



విజయనగరం: స్థానిక పోలీసు కార్యలయంలో సోమవారం డిఎస్పీ ఎం.శ్రీనివాసరావు నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు జిల్లా నలుమూలల నుండి 15 ఫిర్యాదులు అందాయి. జి.ఎల్.పురం, విజయనగరంగంట్యాడ, దత్తిరాజేరు మండలాలన నుంచి వచ్చిన ఫిర్యాదుదారుల వినతులు తీసుకుని సంబంధిత అధికారులతో చరవాణిలో మాట్లాడి వెంటనే ఆయా సమస్యలు పరిష్కరించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ సిఐ.జి.రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## జాబ్ వేస్తానని నమ్మించి పరార్



భీమునిపట్నం : భీమిలి కీ సమీపం లో వున్న బ్యాంకు కాలనీ లో వున్న మత్యరాజు రాధాకృష్ణ శర్మ ఆరు ఏళ్ళ క్రితం బ్యాంకు కాలని కు వచ్చి చుట్టూ ప్రక్కల వారితో తన కూతురు గీతం లో ఇంజినీరింగ్ చదువుతున్నాదని నేను శ్రీశైలం దేవస్తానం లో అర్చకుడి గా పనిచేశానని అక్కడ వున్న వారిని నమ్మించి మోసం చేసాడు. తన నివాసం లో దుర్గా దేవి పీటం పెట్టి పూజలు చెయడం తో పాటు వచ్చిన వారికీ జాతకాలు చెబుతూ అందరి వద్ద గుర్తింపు పొందాడు. అక్కడ కి వచ్చిన వాళ్ళతో నాకు తిరుమల తిరుపతి దేవస్థానం లోని పెద్దలతో పరిచయాలు వున్నాయని అక్కడ మీ వాళ్ళకి ఉద్యోగాలు వేయిస్తానని నమ్మించా డు అందరూ ఆయన చెప్పింది నమ్మి. గోవిందరావు దగ్గర ఐదు లక్షలు, పి.మహ లక్ష్మి ఐదు లక్షలు,రాజు ఐదు లక్షలు, అలాగే మరో పదహరు మంది వద్ద మూడు నుంచి ఐదు లక్షలు మొత్తం అరవై లక్షలు వరకు ఇచ్చారు. నేను పండగ కి వెళ్లి వస్తానని అంధరకి చెప్పి బోగి నాడు బయలు దేరి వెళ్ళిన రాదా కృష్ణ, తిరిగి ఇంతవరకు రాకపోతే అనుమానం వచ్చి ఫోన్ చేసి చూస్తె ఫోన్ పని చేయక పోవడంతో అంతా మోసపోయామని అనుకున్నారు. దీనిపై మోసపోయిన బాధితులు పోలీసులను ఆశ్రయించి ఎస్.ఐ.పి.శ్రీను కు పిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని అన్నారు.

## పిఎస్‌ఎస్ ఆన్‌లైన్‌లో లోపాలు: జనసేన ఫిర్యాదు




విజయనగరం: ప్రభుత్వం చేపడుతున్న ప్రజాసాధికార ఆన్‌లైన్‌లో లోపాలున్నాయని, దానివల్ల అర్హులైన వారు సంక్షేమ పథకాలకు దూరం కావలసి వస్తున్నదని సర్వే కారణంగా జిల్లా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై జనసేన పార్టీ నాయకులు త్యాడ రామకృష్ణ సోమవారం జరిగిన గ్రీవెన్సు సెల్‌లో వినతి పత్రం ఇచ్చారు. రోజూవారి కూలీ చేసుకునే వ్యక్తికి కారు ఉన్నట్లు, వ్యాపారం చేస్తున్న వ్యక్తిని పేదవానిగా నమోదు అవుతున్న సంఘటనలు చాలా ఉన్నాయని ఆయన తెలిపారు. ఇలాంటి లోపాలను సరిచేసి పిఎస్‌ఎస్‌లో నమోదు కాని వారి కోసం వార్డు, గ్రామస్థాయిలో నమోదు కేంద్రాలు ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేవారు. ఈ కార్యక్రమంలో జనసేన నుంచి మహిళలు సర్వమంగళ, పుష్పకుమారి, కార్యకర్తలు నవీన్‌కుమార్, రాజేష్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## గవర కులస్తులకు ప్రత్యేక కార్పొరేషన్‌పై హర్షం

విశాఖపట్నం : ఇటీవల రాజమండ్రిలో నిర్వహించిన బీసీ సదస్సులో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గవర కులస్తుల సంక్షేమం కోసం ప్రత్యేక కార్పొరేషన్లు ఏర్పాటు చేస్తామనడం ఎంతో ఆనందదాయకమని కేంద్ర గౌరీ సేవా సంఘం అధ్యక్షులు ఆడారి అప్పారావు అన్నారు. సోమవారం విజెఎఫ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న బీసీ డి నుండి బీసీఏలుగా గవర కులస్తులను మారుస్తామని సీఎం ప్రకటించడం శుభపరిణామం అన్నారు. అంతేకాకుండా అమరావతిలో కొంత స్థలాన్ని కూడా తమ కులస్తులకు కేటాయిస్తామని హామీ ఇవ్వడం సంతోషకరమన్నారు. ఈ సమావేశంలో గవర కులస్తుల సంఘం నాయకులు బొడ్డేటి వెంకటరావు, అయితం శెట్టి వెంకటరమణ, దాడి ఈశ్వరరావు, దొడ్డి శ్రీను, మారిశెట్టి అచ్యుతరాం, పిలా సుబ్బారావు, పీలా వెంకటప్పరావు తదితరులు పాల్గొన్నారు.

## నైతిక వర్తనకు సాధనాలు శతకపద్యాలు



విజయనగరం: శతకాలు సమాజ చైతన్యానికి దోహదం చేస్తాయని సాహితీవేత్త కొడుకుల పురషోత్తం అన్నారు. స్థానిక జిల్లా గ్రంధాలయంలో జరిగిన విజయభావన 482వ సాహితీ సభలో ఆయన ప్రసంగించారు. నైతికవర్తనకు సాధనాలు వేమన, సుమతి, భాస్కర శతకాలు ఉదాహరణగా చెప్పవచ్చని అన్నారు. ఈ సభలో రెడ్‌క్రాస& నిర్వహకులు కె.ఆర్.డిప్రసాదరావు, సంస్థ అధ్యక్షులు డా.ఎ.గోపాలరావు, కన్వీనర్ పి.లక్ష్మణరావు, బి.హెచ్.నరసింహం, బి.హెచ్.సూర్యలక్ష్మి, ఇ.హెచ్.వ్మాల, డా.జక్కు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఆలయాల్లో రాజకీయ ప్రచారాలు, ప్రకటనలు నిషేధించడం అభినందనీయం

## - మాజీ ముఖ్యమంత్రి నాదేండ్ల



అన్నవరం: తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ సత్యదేవుని సన్నిధికి విచ్చేసిన మాజీ ముఖ్యమంత్రి నాదేండ్ల. భాస్కరరావు స్థానిక రాఘవేంద్ర రెసిడెన్షియల్ నందు మీడియా సమావేశంలో మాట్లాడుతూ బీసీల మీద రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కపట ప్రేమ తప్ప మరి ఏమీ లేదని, చంద్రబాబు బీసీ ప్రధానిని వ్యతిరేకిస్తూ, బీసీ సమావేశాలు పెట్టడం, బీసీ కార్పొరేషన్‌లు ప్రకటించడం గర్హనీయం. 3 సంవత్సరాలకు ఒక్క సారి ఉద్యోగులలో బదిలీలు ఉన్నట్లే రాజకీయ నాయకులలో కూడా 10 సంవత్సరాలకు ఒకసారి వేరొక పార్టీ వాళ్లకు అవకాశం ఇవ్వాలని మాజీ ముఖ్యమంత్రి నాదెండ్ల భాస్కరరావు విలేఖరుల సమావేశంలో ఆసక్తికర వ్యాఖ్యలు చేసారు. అదేవిధంగా నాదేండ్ల.భాస్కరరావు మాట్లాడుతూ నా జీవితంలో చేసిన అతి పెద్ద పొరబాటు. ప్రాంతీయ పార్టీని ప్రోత్సహించి ఎన్టీఆర్‌తో తెలుగుదేశం పార్టీ పెట్టించడమే అని అన్నారు. అలాగే ముఖ్యమంత్రి చంద్రబాబు విదేశీ పర్యటనల పేరిట, పారిశ్రామిక సదస్సులు నిర్వహించి ప్రజా ధనం దుర్వినియోగం చేయడం సహించరాని విషయం అని, అలాగే ప్రధానితో చీటికీ, మాటికి తగవులు పెట్టుకోవడం ద్వారా రాష్ట్ర అభివృద్ధిని అడ్డుకుంటున్నారు అని, ప్రస్తుతం రాబోయే రోజులలో రాష్ట్ర ప్రజలు మార్పు కోరుకుంటున్నారు అని, అది ఏ పార్టీ అనేది రాబోయ్ రోజులలో స్పష్టత వస్తుంది అని, అలాగే జీవించి ఉన్న వ్యక్తుల చరిత్ర సినిమా తీయాలనుకుంటే వారి అనుమతి తప్పనిసరి అని బీహార్ హైకోర్టు తీర్పు ఇచ్చిన నేపథ్యంలో రాబోయే రాజకీయ మైన చిత్రాలలో నా పాత్రపై మా న్యాయవాదులు చూసుకుంటారు అని తెలిపారు.

సత్యదేవుని సేవలో : నాదెండ్ల భాస్కరరావు శ్రీ స్వామివారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయనకు ఆలయ మర్యాదలతో ఆలయ ఈవో త్రినాధ రావు ఘన స్వాగతం పలికారు. దర్శనం అనం తరం వేద పండితులు వేద ఆశీస్సులు అందజేసి శ్రీ స్వామివారి ప్రసాదాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో పిఆర్ఓ తులా.రాముడు తదితరులు పాల్గొన్నారు.

# గోస్తని, తాటిపూడి నదులను పరిరక్షించాలి, గ్రానైట్ క్వారీ అనుమతులు రద్దు చేయాలి : సిపిఐ(ఎం)



విశాఖపట్నం :విశాఖ జిల్లా, అనంతగిరి మండలం, బింపోలు పంచాయితీకి నందకోట రెవిన్యూ పరిధిలో గల 118 హెక్టార్ల గ్రానైట్ క్వారీ వెలికి తీసేందుకు ప్రభుత్వం గ్రానైట్ తవ్వకాలకు అనుమతులు మంజూరు చేసింది. ఆ భూములలో బింపోలు పంచాయితీకి చెందిన సుమారు 9 గ్రామాలకు చెందిన 2000 మంది ప్రజలు జీడిమామిడి తోటలు సాగుచేసుంటూ జీవనం సాగిస్తున్నారు. వీరంతా పేద గిరిజనులు. తరాతరాలుగా సాగుచేసుంటున్న పట్టాలు మంజూరు చేయలేదు. అధికారులకు అనేక మార్లు విన్నవించినా పట్టించుకోలేదు. ఇప్పుడు మైనింగ్ మాఫియా వచ్చి రాళ్ళగరువు, లువ్వ గ్రామాలు ఖాళీ చేయాలని బెదిరింపు చర్యలకు పూనుకుంటున్నారు. గిరిజనుల అనుమతి లేకుండా ఏకపక్షంగా ప్రభుత్వం అనుమతులివ్వడం ఎంతవరకు సమంజసం. ఈ అనుమతులను పర్యావరణ శాస్త్రవేత్తలు కూడా తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. ఏజెన్సీలో అక్రమ మైనింగ్ జరగటం వలన గిరిజనులు అనేక ప్రాంతాల్లో వ్యతిరేకిస్తున్నారు. అయినా ప్రభుత్వం మొండిగా అనుమతులు ఇవ్వడం వలన గిరిజనులు తీవ్రంగా ప్రతిఘటిస్తున్న మీకు విధితమే. ఈ గ్రానైట్ త్రవ్వకాలకు అతి దగ్గర్లో గోస్తని నది నీరు ప్రవహిస్తుంది. ఆ నీరు తాటిపూడి రిజర్వాయర్‌కు వస్తుంది. గోస్తని, తాటిపూడి నీరు కలుషితమౌతుంది. విశాఖ, విజయనగరం జిల్లాలకు తాగు, సాగునీరుకి తీవ్ర ఇబ్బంది కలుగుతోంది. పర్యావరణం నాశనమౌతుంది. పంట సాగుబడి దెబ్బతింటుంది. గ్రామాల ప్రజలు అనారోగ్యానికి గురౌతారు. కావున గ్రానైట్ మైనింగ్ త్రవ్వకాల కోసం ఇచ్చిన అనుమతులు వెంటనే రద్దు చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్‌కు వినతిపత్రం అందచేశారు.

# ఆర్టీసీ నిర్లక్ష్యానికి వ్యక్తి బలి ... !!!

## – రద్దీగా ఉండే ప్రాంతాల్లో కూడా స్పీడుగా దూసుకెళుతున్న ఆర్టీసీ వాహనాలు ...



చోడవరం : పట్టణంలో ఆర్టీసీ కాంప్లెక్స్ ఎదురుగా అనకాపల్లి నుండి చోడవరం వైపు స్పీడుగా వస్తున్న ఆర్టీసి బస్సు ఢీకొనడంతో సోమవారం కశింకోటకు చెందిన తోకల శ్రీనివాసరావు (50) మృతి చెందాడు. మృతుని తండ్రి గంగరాజు ఫిర్యాదు మేరకు చోడవరం పోలీసులు కేసు నమోదు చేసారు. దీనిపై మృతుని తండ్రి తెలియజేసిన వివరాల ప్రకారం చోడవరంలోని ఓ రైస్ మిల్లులో మెకానిక్ తోకల శ్రీనివాసరావు మెకానిక్‌గా పనిచేసేవాడన్నారు. మృతునికి భార్య, ఇద్దరు కుమార్తెలు, ఓ కుమారుడున్నట్లు తెలిపారు. కుటుంభం జీవనోపాధికి వచ్చిన తన కుమారుడ్ని ఆర్టీసీ బస్సు రూపంతో మృత్యువు తీసుకు పోయిందని కుటుంభ సభ్యులు భోరున విలపిస్తున్నారు.

ఇదిలా ఉండగా నిత్యం రద్దీగా ఉండే ప్రాంతాల్లోను, ఆర్టీసీ కాంప్లెక్స్ సమీపంలో బస్సులు అతివేగంగా దూసుకు రావడంతోనే ఈ ప్రమాదం జరిగిందని స్థానికులు ఆరోపిస్తున్నారు. గతంలో కూడా పాడేరు నుండి విశాఖపట్నం వెళుతున్న బస్సు కాంప్లెక్స్ ఇన్‌గేటు వద్ద ఓ వ్యక్తిపై నుండి దూసుకు పోయిందని గ్రామస్థులు చెబుతున్నారు. స్థానిక పోలీసులు ట్రాఫిక్ నిబంధనలను పట్టించుకోని వారిపై తగిన చర్యలు తీసు కోపోవడం వల్లనే ఇటువంటి ప్రమాదాలు తరచూ జరుగుతున్నాయని ప్రయాణీకులు, గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. రద్దీగా ఉండే ప్రాంతాల్లోను, రద్దీ సమయాల్లో వాహనాల వేగం తగ్గించాలని ప్రజాసంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. ఆర్టీసీ అతి వేగానికి ఓ కుటుంబం తమ యాజమానిని కోల్పోవడంతో, ఆ కుటుంబం రోడ్డున పడే పరిస్థితి దాపురించిందని స్థానికులు ఆరోపిస్తున్నారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు శ్రీనివాసరావు శవాన్ని పోష్టుమార్టంకు తరలించి, ఆర్టీసి డ్రైవరును అదుపులోకి తీసుకొని కేసు దర్యాప్తు చేస్తున్నారు.

# సత్యదేవుని హుండీ ఆదాయము 17 రోజులకు రూ.66.86లక్షలు

అన్నవరం: తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానం తాలూకా హుండీలు లెక్కింపు సోమవారం నిర్వహించారు. గడచిన17 రోజులుకు గాను సత్యదేవుని హుండీల ఆదాయం రూ.66,86, 622/-(అరవై ఆరు లక్షల,ఎనభై ఆరు వేల,ఆరు వందల ఇరవై రెండు రూపాయలు) రాగా బంగారం 61 గ్రాములు,వెండి 695 గ్రాములు,యుఎస్ఏ కరెన్సీ 400డాలర్లు, దిర్హామ్స్, సింగపూర్ 10 డాలర్లు,ఆస్ట్రేలియా 55 డాలర్లు,సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఒమన్ 1రియాల్ మరియు ఇతర విదేశీ కరెన్సీతో పాటుగా మరియు రద్దయిన కరెన్సీ రూ.1,07,500/-లభ్యమయ్యాయి. ఈ హుండీల లెక్కింపు కార్యక్రమంలో ఈవో వి.త్రినాధరావు, ఏసి ఈరంకి. జగన్నాధరావు, పిఆర్వో తులా.రాముడు, ఛైర్మెన్ ఐవి.రోహిత్ మరియు పాలకమండలి సభ్యులు కొత్త.కొండబాబు, దేవస్థానం అధికారులు, సిబ్బంది, పురోహితులు, అర్చకులు, నాయీ బ్రాహ్మణులు తదితరులు పాల్గొన్నారు.

# పాడిరైతులకు అండగా హెరిటేజ్ డెయిరి



అచ్యుతాపురం :హెరిటేజ్ డెయిరి కి పాలు పోసే పాడిరైతులుకు డెయిరి అండగా ఉంటుందని అచ్యుతాపురం శాఖ మేనేజర్ కూండ్రపు శేషు అన్నారు. మండలంలో దుప్పితూరు శివారు ముసలమ్మపాలెం గ్రామంలో హెరిటేజ్ డెయిరికి పాలు పోసే పాడిరైతులు మృతి చెందారు. వారి కుటుంబాలకు 25 వేలు రూపాయల బీమా చెక్కులను ఆయన పంపిణి చేశారు .ఈ కార్యక్రమంలో ప్రశాంతి పాలిటెక్నిక్ విద్యాసంస్థల అధినేత ధర్మిరెడ్డి ప్రసాద్, పాలసంఘం అధ్యక్షుడు అప్పలదొర, సన్నిబాబు, అచ్చిబాబు, రమణ తదితరులు పాల్గొన్నారు

## 30న మండల ప్రజా పరిషత్తు సర్వసభ్య సమావేశము - ఎం.పి.డి.ఒ. జి.వి.చిట్టిరాజు

చోడవరం : ఈ నెల 30న చోడవరం మండల ప్రజా పరిషత్తు సర్వ సభ్య సమావేశము నిర్వహించనున్నట్లు ఎం.పి.డి.ఒ. జి.వి.చిట్టిరాజు సోమవారం ఓ ప్రకటనలో తెలియజేసారు. ముసాయిదా ఉత్తర్వులపై ఈ సమావేశములో చర్చ జరగనుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి ఎం.పి.పి., ఎం.పి.టి.సి.లు, ప్రజాప్రతినిధులు, మండల స్థాయి అధికారులు తప్పనిసరిగా హాజరుకావలసిందిగా కోరారు.

# నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

యలమంచిలి: యలమంచిలి మండలంలో మంగళవారం విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని ట్రాన్స్కో ఏఈ వెంకటరావు తెలిపారు. విద్యుత్తు లైన్‌లో మరమ్మత్తులు ఇందుకుగాను 33/11 కె.వి. విద్యుత్ ఉపకేంద్రంలో ఎల్.పి.డి.ఎస్ అభివృద్ధి పనులు నిమిత్తం ఉదయం 10:00 గంటల నుండి 4:00 గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కారణంగా యలమంచిలి, యర్రవరం, కొత్తపాలెం, కట్టుపాలెం, సోమలింగపాలెం, రామారాయుడుపాలెం ప్రాంతాలకు విద్యుత్ సరఫరా నిలిచిపోతుంది అన్నారు. దేనికి ప్రజలు సహకరించాలని కోరారు.

## అచ్యుతాపురంలో సీఎం చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం

అచ్యుతాపురం : మండల కేంద్రమైన అచ్యుతాపురంలో సోమవారం సీఎం చంద్రబాబు చిత్రపటానికి యలమంచిలి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు, ఎంపీ ముత్తంశెట్టి శ్రీనివాసరావు, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ లాలం భవానీ, రాష్ట్ర టిడిపి నాయకులు లాలం భాస్కరరావు పాలాభిషేకం చేశారు. ఆలాగే మండలంలో పలు గ్రామాలలో అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రాజాన రమేష్ కుమార్, జడ్పీటిసీ జనపరెడ్డి శ్రీనివాసరావు, మార్కెట్ కమిటి చైర్మన్ దూళి రంగనాయకులు, మండల టిడిపి నాయకులు కూండ్రపు వెంకునాయుడు, కూనిశెట్టి రమణ, పిహెచ్ సి అభివృద్ధి కమిటి చైర్మన్ దేశంశెట్టి ఎల్లయ్యనాయుడు, మాజీ సర్పంచ్ పీలా తులసీరామ్, మామిడి శివ అప్పారావు, కొండకర్ల మాజీ పిఏసిఏస్ డైరెక్టర్ సింగంపల్లి అప్పారావు, ప్రజలు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఇండియా మిషన్ ఆధ్వర్యంలో గ్రూప్ 3కి శిక్షణ

అమలాపురం: అంబేద్కర్ ఇండియా మిషన్(ఎఐఎం) వ్యవస్థాపకులు పివి సునీల్‌కుమార్ ఐపిఎస్ వారి ఆధ్వర్యంలో పంచాయితీ సెక్రటరీ(గ్రూప్ 3) ఉద్యోగాలకు కోనసీమలోని ఎస్సీ(మాల) నిరుద్యోగ యువతీ, యువకులకు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు ఎఐఎం కోనసీమ కన్వీనర్ జెఎస్ రాజ్‌కుమర్ తెలిపారు. శిక్షణ అనంతరం అభ్యర్థులకు స్టడీమెటిరియల్ అందజేస్తామన్నారు. ఈ కోచింగ్‌కు అత్యుత్తమ నైపుణ్యం గల అధ్యాపకులు శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఆసక్తిగల అభ్యర్థులు ఈ నెల 30వ తేదీన స్థానిక నల్లవంతెన వద్దగల మిరియా కళాశాలలోని ఎఐఎం స్టడీ సెంటర్‌ను సంప్రదించి అభ్యర్థులు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలియజేశారు. మరిన్ని వివరాలకు 9640251956, 7799117781 నెంబర్లను సంప్రందించాలని రాజ్‌కుమార్ కోరారు.

# ది అమలాపురం జూనియర్ కశాలలో కేంపస్ ప్లేస్‌మెంట్స్ ప్రారంభం

అమలాపురం: స్థానిక ఎర్రవంతెనవద్దగల ది అమలాపురం జూనియర్, డిగ్రీ కళాశాలలో కేంపస్ ఇంటర్వ్యూలు సోమవారం ప్రారంభమయ్యాయి. ఈ ఇంటర్వ్యూలో హెచ్‌డిఎఫ్‌సి, గెట్‌సెట్, వొడాఫోన్, స్పార్కిల్ ఎంఎన్‌సి, గాడ్రేజ్ తదితర సంస్థలు ఉద్యోగాలకు అభ్యర్థుల సెలక్షన్స్‌కు ఆయా కంపెనీల మేనేజర్స్ హాజరయ్యారని పాఠశాల డైరెక్టర్స్ ఎం రాంబాబు, కిరణ్‌కుమార్‌లు తెలిపారు. ఈ కేంపస్ సెలక్షన్స్‌లో మండలంలోని వివిధ ప్రాంతాలకు చెందిన విద్యార్థులు ఇంటర్ నుండి డిగ్రీ స్థాయి విద్యార్థులు పాలొన్నారు. ఈ ఇంటర్వ్యూలు 28వ తేదీ నుండి 30వ తూదీ వరకు జరుగుతాయని , ఈ అవకాశాన్ని నిరుద్యోగ యువతీ , యువకులు సద్వినియోగం చేసుకోవాలని రాంబాబు కోరారు.

# సరస్వతీ పార్కుకు మహర్దశ

## ఎమ్మెల్యే వాసుపల్లిని ఘనంగా సత్కరించిన వాకర్స్



విశాఖపట్నం: 27వ వార్డులోని సరస్వతీ పార్కును రూ.35లక్షలతో ఆధునీకరిస్తున్నట్లు ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ ప్రకటించారు. అభివృద్ధి పనులకు సోమవారం శంకుస్థాపన చేశారు. పనులు యుద్ధప్రాతిపదిక పూర్తి చేయనున్నట్లు తెలిపారు. సరస్వతీ పార్కులో సేద తీరడానికి, వ్యాయామాలు చేయడానికి నిత్యం వేలాది మంది వస్తుంటారన్నారు. పార్కును అభివృద్ధి చేయాలని వాకర్స్ కోరడంతోనే వెంటనే పనులకు ప్రణాళికలు చేశామన్నారు. సోమవారం పనులకు శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. పార్కులో.. సౌకర్యాలు కల్పిచండంతో పాటూ.. పచ్చదనానికి అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు వెల్లడించారు. ఆక్సిజన్‌తో పాటూ ఆహ్లాదం, ఆరోగ్యం అందించే చెట్లను పార్కులో ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. అడిగిన వెంటనే.. పార్కు అభివృద్ధిపనులకు శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్‌ను వాకర్స్ సభ్యులు సత్కరించారు. అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో వార్డు అధ్యక్షుడు బాపూ ఆనంద్, రామానంద్, కర్రి ధనలక్ష్మి బి.ఉమామహేశ్వరావు నల్లయ్య, భాషా, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు హామీలపై చేనేతలు హర్షం



కాట్రేనికోన : ఆదివారం రాజమండ్రి నగరంలోలో జరిగిన జయహో బిసి కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బిసిలకు ఇచ్చిన వరాలపై కాట్రేనికోన మండలం లో చేనేత నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కాట్రేనికోనలో చేనేత నాయకులు వట్టూరి రాంప్రసాద్‌రావు మాట్లాడుతూ వెనుకబడిన తరగతులకు ప్రత్యేక కార్పొరేషన్లు ఏర్పాటు చెయ్యడం గర్వకారణమని అన్నారు. చేనేతలకు ఈ కార్పొరేషన్ ఏర్పాటు చెయ్యడం ద్వారా మంచి అభివృద్ధి సాధిస్తారని ఆయన అన్నారు. ఎప్పటినుంచో చేనేత కార్మికులు కార్పొరేషన్ ఏర్పాటు చెయ్యాలని అనేక సంవత్సరాలుగా అనేక ప్రభుత్వాలను డిమాండ్ చేసినప్పటికీ ఫలితం లేకపోయింది. ఈనాటితో ఈ కోరిక నెరవేరిందని అన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చేనేత కార్మికులు పాల్గొన్నారు.

# పేదరికం లేని సమాజ స్థాపనే ప్రభుత్వ లక్ష్యం

## రాష్ట్ర గృహనిర్మాణ శాఖ మంత్రి కాలువ శ్రీనివాసులు



యలమంచిలి : పేదరికం లేని సమాజ స్థాపనే తమ ప్రభుత్వ లక్ష్యం అని గృహనిర్మాణ శాఖ మంత్రి కాలువ శ్రీనివాసులు అన్నారు. యలమంచిలి మండలం, లైన్‌కొత్తూరు గ్రామంలో రూ. 2.88 కోట్లతో నిర్మించిన 60 గృహాలను సోమవారం మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయని మాట్లాడుతూ నిరుపేదలకు శాశ్వత కల్పించేందుకు ప్రభుత్వంతో పాటు ప్రైవేటు సంస్థ కాంటినెంటల్ కాఫీ కంపెనీ ముందుకు రావడం ఎంతో అభినందనీయమన్నారు.

ఈ గృహాల నిర్మాణంలో అయిన ఖర్చులో సగం నిధులను కాంటినెంట్ కాఫీ కంపెనీ సమకూర్చినదని మంత్రి తెలిపారు. దీన్ని స్ఫూర్తిగా తీసుకొని మరి కొన్ని ప్రైవేట్ కంపెనీలు ముందుకు రావాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో గృహ నిర్మాణ సంస్థ ఎండి కాంతిలాల్ దండే, కాంటినెంట్ కాఫీ కంపెనీ ఎండి చల్ల రాజేంద్ర ప్రసాద్, అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు, జిల్లా పరిషత్ ఛైర్పర్సన్ లాలం భవాని భాస్కర్, శాసన మండలి సభ్యులు పప్పల చలపతిరావు, యలమంచిలి శాసన సభ్యులు పంచకర్ల రమేష్ బాబు, జిల్లా గృహ నిర్మాణ శాఖ పీడీ ప్రసాద్, గృహ లబ్ధిదారులు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# కిడ్నీ బాధితుడికి ఆర్థిక సహాయం



పిఠాపురం : కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతున్న పట్టణానికి చెందిన కప్పగంతుల సత్య కిరణ్‌కు పిఠాపురానికి చెందిన ప్రముఖ దత్తప్రచారకులు లక్ష్మీ నారాయణ దత్త ఆ కుటుంబాన్ని పరామర్శించి బాధితుడి భార్య కప్పగంతుల నాగ సుందరీ పద్మకు రూ.6 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. రెండు కిడ్నీలు పాడై కాకినాడ ట్రస్ట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సత్యకిరణ్ ఆరోగ్యం త్వరగా కోలుకోవాలని ఆ దత్తాత్రేయ స్వామిని కోరుతున్నానన్నారు. ఎవరైనా దాతలు స్వచ్ఛంధంగా ముందుకు వచ్చి వీరి కుటుంబాన్ని ఆర్థికంగా సహకరించాలని ఆయన కోరారు. దాతలు ఎవరైనా ఈ కుటుంబాన్ని సహాకరించాలి అనుకుంటే 6302933130 ఈ ఫోన్ నెంకు సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో రావుల రమేష్, రెడ్డెం రాజా, బ్రాహ్మణ పరిషత్ అధ్యక్షుడు యనమండ్ర సూర్యనారాయణ, త్రిమూర్తాచార్యులు తదితరులు వున్నారు.

# ఓడిపోయాం, మా పైసలు మాకివ్వండి :

## తెలంగాణలో కొత్త ' పంచాయితీ '

హైదరాబాద్: తెలంగాణ 'పంచాయతీ' ఎన్నికల వేళ కొత్త 'పంచాయితీ' తెరమీదకొచ్చింది. గ్రామపోరులో నిలిచి ఓడిపోయిన అభ్యర్థులు వ్యవహరిస్తున్న తీరు చర్చానీయాంశంగా మారింది. సర్పంచులుగా, వార్డు మెంబర్లుగా పోటీకి దిగి ఓడిపోవడంతో.. తాము పంచిన డబ్బులు వసూలు చేసుకుంటుండటం సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. ఎన్నికలంటే గెలుపోటములు సహజం. కానీ ఎన్నడూలేని విధంగా ఈసారి ఓడిపోయిన అభ్యర్థులు.. తాము ఓటర్లకు పంచిన డబ్బులు తిరిగి వసూలు చేసుకోవడానికి సిద్ధం కావడం ప్రాధాన్యత సంతరించుకుంది. తెలంగాణ పంచాయతీ ఎన్నికల్లో డబ్బు ఏరులై పారుతోంది. ఇప్పటివరకు జరిగిన రెండు విడతల్లో పోటీ చేసిన అభ్యర్థులు విచ్చలవిడిగా డబ్బు ఖర్చుపెట్టారు. ఎన్నికలకు వెళితే గెలిస్తామో లేదో తెలియని పరిస్థితుల్లో చాలాచోట్ల ఏకగ్రీవానికి సై అన్నారు. ఆ మేరకు ఖర్చు ఎంతైనా వెనుకాడలేదు. అయితే ఎన్నికలు జరిగి ఓడిపోయిన వాళ్ల బాధ మాత్రం వర్ణనాతీతం. లక్షలు ఖర్చు పెట్టిన కూడా విజయం వరించకపోవడంతో తట్టుకోలేకపోతున్నారు. ఆ క్రమంలో ఓటర్లకు పంచిన డబ్బులు, చీరలు, గృహోపకరణాలు, ఇతర వస్తువులు తిరిగి తీసుకోవడానికి సిద్ధమవుతున్నారు. తమకే ఓట్లేస్తామని మాట ఇచ్చి డబ్బులు తీసుకుని చివరకు ఓడిస్తారా అంటూ అసహనం వ్యక్తం చేస్తున్నారు.

ఒకచోట సర్పంచ్ గా బరిలోకి దిగినతను గెలుపే లక్ష్యంగా కేవలం ఓట్ల కోసం 2 -3 లక్షల రూపాయలు ఖర్చు పెట్టినట్లు తెలుస్తోంది. ఆయా కులసంఘాలకు లక్ష రూపాయల వరకు ఇవ్వగా, ఓటర్లకు మరో లక్ష పంచినట్లు తెలుస్తోంది. అయితే ఎన్నికల్లో ఓడిపోవడంతో తాను ఎవరికైతే డబ్బులు ఇచ్చాడో వాళ్ల ఇంటిచుట్టూ తిరుగుతున్నారట. కులసంఘాల పెద్దలు మాత్రం ఆయన డబ్బులు తిరిగి ఇస్తామని మాట ఇచ్చినప్పటికీ.. ఓటర్లు మాత్రం తిరగబడుతున్నారట. సూర్యాపేట జిల్లాలో జరిగిన ఇలాంటి ఘటన వాట్సాప్ లో తెగ వైరల్ అవుతోంది. అర్వపల్లి మండలం జాజిరెడ్డిగూడేంకు చెందిన ఒకతను.. తన భార్యను వార్డుమెంబర్ గా పోటీ చేయించారు. దాదాపు 250 వరకు ఓట్లున్న ఆ వార్డులో ఓటుకింత అని డబ్బులు పంచారు. తీరా ఎన్నికల్లో ఆమె ఓడిపోవడంతో.. తాను డబ్బులిచ్చినోళ్ల దగ్గరికి వెళ్లి రిటర్న్ ఇవ్వాలని అడుగుతున్నారు. అయితే కొందరు ఏమనలేకపోతున్నా.. మరికొందరు మాత్రం ఎందుకివ్వాలంటూ ప్రశ్నిస్తున్నారట. పంచాయతీ తొలి విడత ఎన్నికల ఫలితాల తర్వాత, వాట్సాప్ లో వైరల్ గా మారిన ఓ వీడియో అందర్నీ ఆశ్చర్యానికి గురిచేసింది. సర్పంచ్ గా ఎన్నిక కావడానికి ఒక్కో ఓటుకు 5వేల రూపాయలు ఇచ్చామని, అయినా గెలిపించలేదని ఓ కుటుంబం బోరున విలపించిన



ఘటన జనాల్లో ఆలోచన రేకెత్తించింది. కనీసం 100 మందికి వాళ్లు డబ్బులు పంచినా.. 5 లక్షల రూపాయలు అవుతాయి. అదే 200 మందికి పంచితే 10 లక్షల రూపాయలు అవుతాయి. గ్రామాభివృద్ధి కోసం ఎన్నుకొనే వారిని ఇలా డబ్బులకు అమ్ముడుపోయి కొనుక్కుంటే.. భవిష్యత్తులో వారు పనులు చేయగలరా అనే వాదనలు తెరపైకి వచ్చాయి.

చాలాచోట్ల సర్పంచ్ గా గెలవాలనే తాపత్రయంతో డబ్బులు లేకున్నా బరిలో నిలిచారు. అక్కడ ఇక్కడ అందినకాడికి అప్పులు చేసి మరీ పోటీ చేశారు. తీరా ఓడిపోవడంతో అప్పులు ఇచ్చినవాళ్ల ఒత్తిడి పెరుగుతోంది. అనవసరంగా పోటీకి దిగామంటూ తలలు పట్టుకుంటున్న సందర్భాలు కూడా కనిపిస్తున్నాయి.

# దర్యాప్తు అధికారి ఔట్

### -ఐసీఐసీఐ బ్యాంక్-వీడియోకాన్ కేసులో సమాచారం లీకు అనుమానాలు

### -దృష్టిసారించిన సీబీఐ.. ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ బదిలీ

న్యూఢిల్లీ: ఐసీఐసీఐ బ్యాంక్-వీడియోకాన్ రుణం కేసులో విచారణ రహస్యాలు లీకవుతున్నాయా?.. విలువైన సమాచారాన్ని సీబీఐ అధికారులే బయటకు పంపిస్తున్నారా?.. అంటే అవుననే అనుమానాలే వ్యక్తమవుతున్నాయి. ఈ కేసు ఇన్వెస్టిగేషన్ అధికారిని సీబీఐ బదిలీ చేయడం ఇందుకు బలం చేకూరుస్తున్నది మరి. ఎస్పీ సుధాంశు ధర్ మిశ్రాను జార?ండ్‌కు ట్రాన్స్‌ఫర్ చేశారు. ఢిల్లీలోని బ్యాంకింగ్, సెక్యూరిటీస్ మోసాల విభాగం నుంచి రాంచీలోని ఆర్థిక నేరాల శాఖకు పంపించారని సంబంధింత వర్గాలు వెల్లడించాయి. ఈ కేసులో ఐసీఐసీఐ బ్యాంక్ మాజీ సీఈవో చందా కొచ్చర్, ఆమె భర్త దీపక్ కొచ్చర్, వీడియోకాన్ గ్రూప్ ఎండీ వేణుగోపాల్ ధూత్‌లపై సీబీఐ ఈ నెల 22న ఎఫ్ఐఆర్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. మరికొన్ని సంస్థల పేర్లనూ ఎఫ్ఐఆర్‌లో పెట్టిన సంగతీ విదితమే. అయితే మిశ్రా తీరుపై ముందు నుంచే అనుమానాలున్న సీబీఐ.. 23న ఆయన్ను బదిలీ చేసేసింది. ఎఫ్ఐఆర్‌పై ఆయన సంతకమే ఉండగా, సోదాలకు సంబంధించిన కీలక సమాచారం లీకవ్వకూడదనే మిశ్రాను సాగనంపింది. 24న ఈ కేసు కొత్త దర్యాప్తు అధికారి మోహిత్ గుప్తా నేత ృత్వంలో పలుచోట్ల తనిఖీలు జరిగినది తెలిసిందే. కాగా, బీఎస్ అండ్ ఎఫ్‌సీ జాయింట్ డైరెక్టర్ ప్రవీణ్ సిన్హాను కూడా సీబీఐ బదిలీ చేసింది. ఈయన స్థానంలో వీ మురుగేషన్‌ను నియమిస్తున్న ట్లు ప్రకటించింది. కాగా, ఎలాంటి కారణం లేకుండానే కేసు ప్రాథమిక విచారణను మిశ్రా పెండింగ్‌లో పెట్టారని సీబీఐ వర్గాలు చెబుతున్నాయి. ఇందుకు సంబంధించి మిశ్రాపై బలమైన ఆరోపణలే వినిపిస్తుండటం గమనార్హం. ఈ క్రమంలోనే ఆయన్న బదిలీపై పంపగా, కొత్త అధికారి చేతికి బాధ్యతల్ని అప్పగించారని సీబీఐ వర్గాలు అంటున్నాయి. వీడియోకాన్ గ్రూప్‌నకు




రుణాల మంజూరులో చందా కొచ్చర్ క్విడ్‌ప్రోకో (నీకిది-నాకది) ఆరోపణలు ఎదుర్కొంటున్న విషయం తెలిసిందే. బ్యాంకింగ్ నిబంధనలను ఉల్లంఘించి స్వప్రయోజనాల కోసం కొచ్చర్.. వీడియోకాన్ గ్రూప్‌నకు రూ.3,250 కోట్ల రుణాలను మంజూరు చేశారని ఆరోపణలుండగా, బ్యాంక్ ఎండీ, సీఈవో పదవులనూ కోల్పోయారు. సీబీఐలో అధికారులు అక్రమాలకు పాల్పడుతున్నారన్న ఆరోపణలు రావడం ఇది రెండోసారి. గతేడాది అక్టోబర్‌లో సీబీఐలో నెంబర్ 2గా ఉన్న రాకేశ్ ఆస్థానాపై ఓ కేసులో భాగంగా లంచం ఆరోపణలు వచ్చినది విదితమే. ఇది సీబీఐలోని ఇద్దరు అత్యున్నత అధికారుల మధ్య గొడవలకు దారితీసింది కూడా. ఈ నేపథ్యంలో ఇప్పుడు మిశ్రా వ్యవహారం సీబీఐని ఇబ్బంది పెడుతుండగా, దీనిపై సమగ్ర విచారణ చేపడుతున్నామని సీబీఐ వర్గాలు స్పష్టం చేస్తున్నాయి. ఐసీఐసీఐ కేసు నెలల తరబడి ఎలాంటి పురోగతి లేకపోవడం కూడా మిశ్రా అవినీతిపై అనుమానాల్ని రేకెత్తిస్తున్నాయి. ఇదిలావుంటే ఐసీఐసీఐ కేసులో ఎఫ్ఐఆర్ నమోదైన రెండు రోజుల తర్వాత కేంద్ర మంత్రి అరుణ్ జైట్లీ.. సీబీఐలో అవినీతి ఆరోపణలపట్ల ట్విట్టర్ వేదికగా స్పందించారు. అత్యాశ, ఉన్మాదం.. దర్యాప్తు అధికారుల నిజాయితీ, నైపుణ్యాన్ని కమ్మేస్తున్నాయని వ్యాఖ్యానించారు.

# 16ఏళ్ల బాలికను రేప్ నుంచి కాపాడిన చీమలు, ఎలాగంటే?

జకర్తా: ఇండోనేసియాలో ఓ ఆసక్తికర సంఘటన చోటు చేసుకుంది. చీమలు చేసిన పని ఓ పదహారేళ్ల బాలిక అత్యాచారానికి గురికాకుండా ఆపింది. చీమల దండు ఓ నిందితుడిని అదేపనిగా కుట్టడంతో బాలిక రక్షించపడింది.

ఇండోనేసియాలో పదహారేళ్ల బాలిక పైన 29 ఏళ్ల టోనీ ఐర్వాన్ అత్యాచారం చేయబోయాడు. అదే సమయంలో కొన్ని చీమల గుంపు అతనిని కుట్టనారంభించాయి. దీంతో అతనును ఆ బాలికను ఏమీ చేయలేని పరిస్థితి ఏర్పడింది. ఈ సంఘటన ఇండోనేసియా సులవేసి ప్రావిన్స్‌లోని సుకమజులో జరిగింది. మనం డ్రైవ్‌కు వెళ్దామని నిందితుడు టోనీ ఐర్వాన్.. పదహారేళ్ల బాలికతో చెప్పాడు. దీంతో ఆమె సరేనని చెప్పింది. డ్రైవ్ సందర్భంగా కొంత దూరం వెళ్లాక.. కాసేపు కలిసి నిద్రపోదామని (అత్యాచారం చేసే ఉద్దేశ్యంతో ఇద్దరం కలిసి పడుకుందామని అడిగాడు) చెప్పాడు. అతను తన



దుర్బుద్ధిని చాటుకునే ప్రయత్నం చేశాడు. దానికి ఆ బాలిక ససేమీరా అన్నది.

డేటింగ్ కోసం కంపెనీ లీవ్, అమ్మాయిలకు ఆఫర్

అదిరిపోయింది: ఎక్కడ, ఎందుకంటే? నిందితుడు మాత్రం ఆమెపై అఘాయిత్యం చేసే ప్రయత్నం చేశాడు. దీంతో ఆమె అతని నుంచి తప్పించుకునే ప్రయత్నాలు చేసింది. ఆమెను బలవంతంగా సమీపంలోని పొదల్లోకి లాక్కెళ్లాడు. అత్యాచార ప్రయత్నం చేశాడు. అదే సమయంలో చీమల గుంపు అతనిని కుట్టింది. ఆ మంట తాళలేక అతను అక్కడి నుంచి కదిలాడు. అప్పుడు బాలిక తప్పించుకుంది. చీమల కారణంగా అత్యాచారం నుంచి ఆమె బయటపడింది. ఆమె వెంటనే సమీపంలోని ఇళ్లలోకి పరుగులు పెట్టింది. స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే వచ్చిన పోలీసులు నిందితుడిని అరెస్ట్ చేశారు. అతనిని రిమాండుకు తరలించారు. ఈ సంఘటన దాదాపు వారం రోజుల క్రితం జరిగింది.

# బ్యాంక్ అధిపతులతో పీయూష్ భేటీ

న్యూఢిల్లీ: కేంద్ర ఆర్థిక మంత్రిగా అదనపు పదవీ బాధ్యతలు నిర్వహిస్తున్న పీయూష్ గోయల్ ఆర్థికరంగం ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలపై ద ృష్టి సారించారు. దీంట్లోభాగంగా బ్యాంకింగ్ వ్యవస్థను మరింత బలోపేతం చేసేందుకు తీసుకోవాల్సిన చర్యల గురించి ప్రభుత్వరంగ బ్యాంకుల అధిపతులతో ఆయన సమావేశంకాబోతున్నారు. సార్వత్రిక ఎన్నికలు దగ్గర పడుతుండటం, మరోవైపు ఈ వారం చివర్లో ప్రవేశపెట్టనున్న మధ్యంతర బడ్జెట్ ముందు జరుగుతున్న ఈ సమావేశం మరింత ప్రాధాన్యతను సంతరించుకున్నది. ఈ సమావేశానికి రిజర్వు బ్యాంక్ గవర్నర్ శక్తికాంత దాస్ హాజరుకాబోతున్నారు. వచ్చే నెల 7న దాస్ తన తొలి పరపతి సమీక్షను ప్రకటించ బోతు న్నారు. క్యాన్సర్ వ్యాధి చికిత్సకోసం అమెరికాకు వెళ్లిన కేంద్ర మంత్రి అరుణ్ జైట్లీ స్థానంలో పీయూష్ గోయల్ ఈ బుధవారం అదనపు బాధ్యతలు స్వీకరించిన విషయం తెలిసిందే. ప్రధానంగా జరుగుతున్న ఈ సమావేశంలో కేంద్ర ప్రభుత్వ పథకాల తీరుతెన్నులు, ఎంఎస్ రుణాల మంజూరు, మొండి బకాయిల సమస్య, బ్యాంకుల ఆర్థిక పరిస్థితి వంటి అంశాలపై చర్చించనున్నట్లు తెలుస్తున్నది.

# ఎప్పుడో రావాల్సింది మీకు.. సిరివెన్నెలతో చిరు..

టాలీవుడ్ దిగ్గజ గేయ రచయితలలో సిరివెన్నెల సీతారామ శాస్త్రి ఒకరు. ఎన్నో మధురమైన గీతాలు ఆయన కలం నుంచి జాలువారాయి. సిరివెన్నెల పాటలు మధురానుభూతిని కలిగించేలా ఉంటాయి. లోతైన భావంతో, అచ్చ తెలుగు పదాలతో పాటలు రాయడంలో సిరివెన్నెల ఆయనకు ఆయనే సాటి అనడంలో అతిశయోక్తిలేదు. ఎన్నో చిత్రాల్లో సిరివెన్నెల అందించిన పాటలు హైలైట్ గా నిలిచాయి. సిరివెన్నెల 80, 90 దశకాల్లో అందించిన పాటలు ఇప్పటికే అదే అనుభూతితో అలరిస్తూ ఉంటాయి. వందలాది చిత్రాలకు పాటలు అందించిన సిరివెన్నెల ఇటీవల భారత ప్రభుత్వం పద్మశ్రీ పురస్కారాన్ని ప్రకటించింది. ఈ సందర్భంగా ఆయనకు అభినందనలు తెలిపేందుకు చిత్ర పరిశ్రమలోని ప్రముఖులు సిరివెన్నెల నివాసానికి క్యూ కడుతున్నారు. మెగాస్టార్ చిరంజీవి సిరివెన్నెలని అభినందించేందుకు ఆయన నివాసానికి వెళ్లారు. సిరివెన్నెల చిరుని ఆప్యాయంగా స్వాగతించారు. పద్మశ్రీ పురస్కారం అందుకోబోతున్నందుకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా చిరు మాట్లాడుతూ ఎప్పుడో రావాల్సింది మీకు ఆలస్యం జరిగింది అని తెలిపారు. మీరు వస్తున్నారని తెలియగానే మీ చిత్రాలకు రాసిన పాటలన్ని నా మదిలో మెదులుతున్నాయి అని సిరివెన్నెల చిరంజీవితో అన్నారు. 1986లో సిరివెన్నెల సీతారామశాస్త్రి 1986లో గేయ రచయితగా తన కెరీర్ ని ప్రారంభించారు. దిగ్గజ సంగీత దర్శకులు కెవి మహదేవన్, ఇళయరాజా, చక్రవర్తి, కీరవాణి, రాజ్ కకోటి సంగీత సారథ్యంలో ఎన్ని అద్భుతమైన పాటలు అందించారు. ఇప్పటి యువ తరానికి తగ్గట్లుగా



కూడా ఆయన పాటలు రాయడంలో దిట్ట. చిరంజీవి నటించిన రుద్రవీణ, దొంగ మొగుడు, వేట లాంటి చిత్రాలకు సిరివెన్నెల పాటలు రాశారు. టాలీవుడ్ చిత్ర పరిశ్రమ ప్రముఖులంతా సిరివెన్నెల శుభాకాంక్షలు తెలిపేందుకు ఆయన నివాసానికి క్యూకట్టారు. మా అసోసియేషన్ అధ్యక్షుడు శివాజీ రాజా, రచయిత సాయిమాధవ్ బుర్రా, సంగీత దర్శకుడు ఆర్పీ పట్నాయక్ సిరివెన్నెల నివాసానికి వెళ్లి శుభాకాంక్షలు తెలియజేశారు. సిరివెన్నెల లాంటి రచయితలు తెలుగు చిత్ర పరిశ్రమకు గర్వకారణం అని వారంతా ప్రశంసలు కురిపించారు. పద్మశ్రీ దక్కించుకుంది 2000 తర్వాత కూడా సిరివెన్నెల జోరు తగ్గలేదు. ఎమోషనల్ ప్రేమ జీతాలు, హుషారెత్తించే పాటలు, మెలోడీ సాంగ్స్ ఇలా అన్నిరకాల పాటలు రాస్తూ దూసుకుపోయారు. ఇప్పటికి సిరివెన్నెల పలు చిత్రాల్లో పాటలు రాస్తూ తన కలానికి పదును తగ్గలేదని నిరూపిస్తున్నారు. దర్శకుడు క్రిష్ జాగర్లమూడి సిరివెన్నెల పద్మశ్రీ పురస్కారం రావడంపై సోషల్ మీడియాలో స్పందిస్తూ.. సిరివెన్నెల సీతారామశాస్త్రిగారి పేరుకి ముందు తనని పలికే అద ృష్టాన్ని పద్మశ్రీ దక్కించుకుందని తెలిపారు.

# చిత్రభాను

## వినయ విధేయంగా 'ఒక్కడే ప్రేక్షకుడు'..

మెగా పవర్ స్టార్ రాంచరణ్‌కు రంగస్థలం చిత్రం ప్రపంచవ్యాప్తంగా విపరీతమైన క్రేజ్ తెచ్చిపెట్టింది. స్టార్‌గానే కాకుండా పెర్ఫార్మర్‌గా కూడా మంచి పేరు తెచ్చిపెట్టింది. దాంతో బోయపాటి రూపొందించిన వినయ విధేయ రామ చిత్రంపై భారీ అంచనాలు పెరిగాయి. అంచనాలకు తగినట్టే రిలీజ్‌కు ముందు భారీగా బిజినెస్ జరిగింది. అయితే ఇప్పటి వరకు రాంచరణ్‌కు వసూళ్ల అడ్డగా మారిన యూఎస్‌లో చేదు అనుభవమే మిగిలింది. వివరాల్లోకి వెళితే.. అమెరికాలో వినయ విధేయ రామ బాక్సాఫీస్ కథ ముగిసింది. శనివారం రోజున దారుణమైన పరిస్థితి కనిపించిందట. థియేటర్‌లో ఒకే ఒక ప్రేక్షకుడు ఉండగా సినిమా నడించిందట. దాంతో కేవలం 13 డాలర్లు మాత్రమే వసూలయ్యాయని ఓ వెబ్‌సైట్ కథనాన్ని వెలువరించింది. దాంతో మెగా హీరో సినిమాకు ఇలాంటి పరిస్థితి రావడం ఇదే మొదటిసారి అనే మాట ట్రేడ్ వర్గాల్లో వినిపిస్తున్నది. యూఎస్‌లో భారీ నష్టాలు యూఎస్‌లో థియేట్రికల్



హక్కులు భారీ మొత్తానికి అమ్ముడుపోయాయి. ఈ చిత్రాన్ని రూ.1.8 మిలియన్లు వెచ్చింది కొనుగోలు చేశారు. మొదటి ఆట నుంచే ప్రేక్షకులు, సినీ విమర్శకులు పెదవి విరచడంతో కలెక్షన్లు భారీగా పడిపోయాయి. చివరకు 2.53 లక్షల డాలర్ల వద్ద బాక్సాఫీస్ రిపోర్టు ముగిసింది. దీంతో బయ్యర్లను భారీగా నష్టాల్లో ముంచెత్తింది. నా ద ృష్టిలో, ఫాన్స్ ద ృష్టిలో బాబాయి ఇలాగే ఉంటాడు: రామ్ చరణ్ పోస్ట్ వైరల్ పండగ సీజన్లో గౌరవంగా వినయ విధేయ రామ సినిమాకు ఫ్లాప్ టాక్ వచ్చినప్పటికీ ఘనమైన వసూళ్లు సాధించింది. పండుగ సీజన్ కావడంలో మెగా ఫ్యాన్స్ పోటెత్తడంతో గౌరవ ప్రదమైన కలెక్షన్లను సొంతం చేసుకొన్నది. రంగస్థలం లాంటి బ్లాక్‌బస్టర్ తర్వాత ఇలాంటి ఫలితం రావడం మెగా అభిమానులు జీర్ణించుకోలేకపోతున్నారు. రాంచరణ్‌కు ఇది రెండోసారి మెగా హీరో రాంచరణ్ సినిమాకు ఇలాంటి పరిస్థితి ఎదురు కావడం ఇది రెండోసారి. గతంలో జంజీర్ రీమేక్‌గా వచ్చిన తుఫాన్ కూడా ఇలాంటి ఫలితాన్నే మిగిల్చింది. అయితే యూఎస్ అంతటా ఒకరోజు కేవలం 13 డాలర్ల అంటే కనీసం 1000 రూపాయలు కూడా సాధించకపోవడం మాత్రం చేదు అనుభవంగా మారింది. ఫ్లాప్ టాక్ వచ్చినా రూ.95 కోట్లు రాంచరణ్, బోయపాటి శ్రీను కాంబినేషన్‌లో రూపొందిన వినయ విధేయ రామ చిత్రం సినీ విమర్శకులు పెదవి విరిచినప్పటికీ సాధారణ ప్రేక్షకులు సినిమాను భుజానకెత్తుకున్నారు. ఈ చిత్రంపై నెగిటివ్ టాక్ వినిపించినప్పటికీ రూ.95 కోట్ల గ్రాస్ వసూళ్లను సాధించి బోయపాటి స్టామినాకు నిదర్శనంగా నిలిచింది.

## నోరు జారిన ఇషా గుప్త..

హాట్ బ్యూటీ ఇషా గుప్త తరచుగా అర్థ నగ్న ఫొటో షూట్స్ చేస్తూ వివాదాల్లో చిక్కుకుంటుంటుంది. తాజాగా ఈషా గుప్త మరో వివాదంలో ఇరుక్కుని నెటిజన్ల ట్రోలింగ్ కు బలైంది. ఓ ఫుట్ బాల క్రీడాకారుడిపై ఈషా గుప్త తన పైత్యాన్ని ప్రదర్శించింది. దీనితో నెటిజన్లు ఈషా గుప్తాపై దుమ్మెత్తి పోస్తున్నారు. ఈషా గుప్త అతడిపై జాతి వివక్ష వ్యాఖ్యలు చేసిందంటూ వివాదం తీవ్రంగా మారుతుండడంతో ఆమె స్పందించింది. క్షమాపణలు తెలిపి వివాదానికి తెరదించే ప్రయత్నం చేసింది. ఇషా గుప్త నైజీరియాకు చెందిన ఫుట్ క్రీడాకారుడు గురించి సంచలన వ్యాఖ్యలు చేసింది. అతడిని గొరిల్లాతో పోల్చుతూ తీవ్రమైన వ్యాఖ్యలు చేసింది. తన ఫ్రెండ్ తో సోషల్ మీడియాలో చాట్ చేస్తున్న సందర్భంగా ఈషా గుప్త నైజీరియా క్రీడాకారుడు అలెగ్జాండర్ లౌబిని అతడొక గొరిల్లా అంటూ కామెంట్ చేసింది. తడిని ఎందుకు గ్రౌండ్ లోకి దించారో అర్థం కావడం లేదు. బెంచ్ మీదే ఉంచాల్సింది అంటూ వ్యాఖ్యానించింది. ఈషా గుప్త వ్యాఖ్యలకు సంబందించిన స్క్రీన్ షాట్ సోషల్ మీడియాలో వైరల్ కావడంతో దుమారం రేగుతోంది. పలువురు నెటిజన్లు వీటిని జాతివివక్ష వ్యాఖ్యలుగా పరిగణిస్తున్నారు. ఈషా గుప్త వైఖరిని తీవ్రంగా తప్పుబడుతున్నారు. ఈషా గుప్త వ్యాఖ్యలని ఫుట్ బాల్ అభిమానులు జీర్ణించుకోలేకున్నారు. స్వయంగానే ఈషా గుప్తనే గతంలో జాతి వివక్షకు



గురైంది. అది ఆమెకు గుర్తులేదా అని నెటిజన్లు ప్రశ్నిస్తున్నారు. దీనితో ఈషా గుప్త ఈ వివాదానికి ఫుల్ స్టాప్ పెట్టాలని భావించి క్షమాపణలు తెలిపింది.

# కివీస్‌పై వరుసగా మూడో విజయం



మౌంట్ మాంగనుయ్: కోహ్లీసేనకు తిరుగులేదు. న్యూజిలాండ్‌పై వరుసగా మూడో వన్డే గెలిచింది. ఐదు వన్డేల సిరీస్‌ను మరో రెండు మ్యాచ్‌లు ఉండగానే 3-0తో కైవసం చేసుకుంది. ముందు బౌలర్లు.. తర్వాత బ్యాట్స్‌మన్ సమష్టిగా రాణించారు. నిలకడతో అదరగొట్టారు. దెబ్బకు కివీస్ చేసేదేమీ లేక డీలా పడిపోయింది. ఒకప్పుడు ఆసీస్, కివీస్ పరిస్థితుల్లో మ్యాచ్‌లు ఆడాలంటే టీమిండియా చెమటోడ్చాల్సి వచ్చేది. ఇప్పుడు పరిస్థితి మారింది. ఒకవైపు పేస్. మరోవైపు మణికట్టు మాయ. భీకరమైన టాప్, మిడిలార్డర్. అందుకే భారత్ వరుసగా రెండో వన్డే సిరీస్‌ను గెలిచింది. నిలకడకు పేరైన పటిష్ఠ న్యూజిలాండ్ జట్టుపై జైత్రయాత్ర కొనసాగించింది. ఇక విరాట్ కోహ్లీ మరో ఘనత సాధించాడు. 63 వన్డేలకు సారథ్యం వహించగా 47 మ్యాచుల్లో జట్టును గెలిపించాడు. క్లైవ్‌లాయిడ్, రికీ పాంటింగ్ 50 వన్డే విజయాల రికార్డుకు చేరువలో నిలిచాడు.

### కోహ్లీ-శర్మ బ్యాటింగ్ విన్యాసం

న్యూజిలాండ్ నిర్దేశించిన 244 పరుగుల లక్ష్య ఛేదనలో టీమిండియాకు శుభారంభమే లభించింది. ఓపెనర్ శిఖర్ ధావన్ (28; 27 బంతుల్లో 6x4), రోహిత్ శర్మ (62; 77 బంతుల్లో 3x4, 2x6) పోటీ పడి ఆడారు. కాగా, జట్టు స్కోరు 39 వద్ద గబ్బర్‌ను బౌల్ట్ ఔట్ చేశాడు. ఆ తర్వాత వచ్చిన టీమిండియా సారథి విరాట్ కోహ్లీ (60; 74 బంతుల్లో 6x4) మరోసారి తన అందమైన ఆటను ప్రదర్శించాడు. సమయోచిత బ్యాటింగ్‌తో ఆకట్టుకున్నాడు. ఆచితూచి ఆడుతూనే సొగసైన కవర్‌డ్రైవ్‌లు ఆడాడు. అతడికి తోడుగా రోహిత్ శర్మ అప్పుడప్పుడు భారీ షాట్లతో విరుచుకుపడ్డారు. వీరిద్దరూ రెండో వికెట్‌కు 113 పరుగుల భాగస్వామ్యం అందించారు. క్రీజులో కుదురుకున్న ఈ జోడీని రోహిత్‌శర్మను ఔట్ చేయడం ద్వారా శాంట్నర్ విడదీశాడు. అప్పుడు స్కోరు 152. మరికాసేపటికే కోహ్లీని బౌల్ట్ పెవిలియన్ పంపించాడు. అప్పటికే చేయాల్సిన రన్‌రేట్ తక్కువగా ఉండటంతో భారత్ విజయం సాధించేందుకు కష్టపడలేదు. అంబటి రాయుడు (40; 42 బంతుల్లో 5x4, 1x6), దినేశ్ కార్తీక్ (38; 38 బంతుల్లో 5x4, 1x6) పోటీపడి ఆడారు. నువ్వానేనా అన్నట్టు బౌండరీలు బాదేశారు. నాలుగో వికెట్‌కు 77 పరుగుల అజేయ భాగస్వామ్యం అందించారు. దీంతో కోహ్లీసేన 43 ఓవర్లకే ఛేదన పూర్తిచేసింది. 7 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. షమికి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ లభించింది.

# వైద్య సేవల విస్తరణకు రాష్ట్రంలో 7 వేల ఎటిఎమ్ కేంద్రాలు

## గీతంలో ఎపిమెడ్‌టెక్ జోన్ సిఇఓ జితేంద్రశర్మ



సాగర్‌నగర్ : రాష్ట్రంలోని మారుమూల గ్రామాలలో సహితం వైద్య సేవలను విస్తరించడానికి అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి ఎనీటైమ్ మెడికల్ కేర్ (ఎటిఎమ్) పేరిట ఏడు వేల వైద్య కేంద్రాలను దేశంలో తొలిసారిగా ఏర్పాటు చేస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ మెడ్‌టెక్ జోన్ మేనేజింగ్ డైరక్టర్ డాక్టర్ జితేంద్ర శర్మ పేర్కొన్నారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ ఇంటర్నేషనల్ బిజినెస్ (జిఎస్ఐబి) ఆద్వర్యంలో సోమవారం జరిగిన ప్రత్యేక కార్య క్రమంలో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొని ప్రసంగిచారు.

సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి ప్రతిఒక్కరికి వైద్య సేవలను అందుబాటులోకి తేవడం, 65 సంవత్సరాలు వయస్సు దాటిన వారికి ఇంటివద్దనే వైద్యం అందించడానికి ఆంధ్రప్రదేశ్ హెూమ్ హెల్త్‌కేర్ ప్రోగ్రామ్‌ను దేశంలో మొదటి సారిగా రాష్ట్రంలో అమలు చేయునున్నట్లు ఆయన తెలిపారు. వైద్య రంగానికి అవసరమైన సాంకేతిక ఉపకరణాలను ఇతరదేశాల నుంచి దిగుమతి చేసుకునే పరిస్థితి మారి దేశీయంగా మెడికల్ టెక్నాలజీ పరికరాలను రూపొందించడానికి మెడ్‌టెక్ జోన్ ఏర్పాటయిందని ఆయన వెల్లడించారు. విశ్వవిద్యాలయంలో పరిశోధనా ఫలితాలకు పరిశ్రమల ద్వారా ఇ-ఆక్షన్ సధుపాయం కల్పిస్తున్నామన్నారు. ఎపిమెడ్‌టెక్ జోన్ తరహాలో దేశంలో మరికొన్ని వైద్య ఉపకరణ తయారీ కేంద్రాలను ఏర్పాటు చేయుడానికి నీతిఅయోగ్ సూచనలు చేసిందన్నారు. మేనేజ్‌మెంట్ నిపుణులు, టెక్నాలజీ నిపుణులు సంయుక్తంగా పనిచేయడం ద్వారా నూతన అవకాశాలను సృష్టించాలన్నారు

గీతం ఇన్‌ఛార్జి వైస్‌ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.శివరామకృష్ణ మాట్లాడుతూ గీతం మెడ్‌టెక్ జోన్ తో అవగాహనా ఒప్పదం కుదుర్చుకోవడానికి సిద్దంగా ఉన్నామన్నారు. ఇంజనీరింగ్, మేనేజ్‌మెంట్ కోర్సులు చదివే వారికి నూతన అవకాశాలపై అవగాహనకు మెడ్‌టెక్ జోన్‌లో ఏర్పాటయిన పారిశ్రామిక యూనిట్‌లు ఉపయోగపడగలవన్నారు.

కార్యక్రమానికి గీతం స్కూల్ ఆఫ్ ఇంటర్నేషనల్ బిజినెస్ డైరక్టర్ డాక్టర్ గౌతమ్ రావు అద్యక్షత వహించారు. కార్యక్రమ కో-ఆర్డినేటర్ డాక్టర్ రాధా రఘురామ పాత్రుని తదితరులు పాల్గొన్నారు.

# ఓట్లకోసమే బీసీలకు గాలం

- కుతంత్ర ఎత్తుగడలను ప్రజలు నమ్మరు
- వైఎస్ఆర్ పథకాలనే కాపీ కొడుతున్నారు
- వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి రొంగలి జగన్నాథం



మాధవధార : ఎన్నికల్లో లబ్ధిపొందడానికి తెలుగుదేశం ప్రభుత్వం చేస్తున్న ఎత్తుగడలను ప్రజలు నమ్మే స్థితిలో లేరని వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి రొంగలి జగన్నాథం అన్నారు. జయహో బీసీ పేరుతో ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమం కేవలం ఎన్నికల ఎత్తుగడలో భాగమని ఆయన విమర్శించారు. బీసీ కులాలందరికి ప్రత్యేక కార్పొరేషన్లు ఏర్పాటు చేస్తామని ప్రకటించడం బీసీల ఓట్లు కోసమేనన్నారు. బీసీ కులాలందరికి కోరిన వరాలను ఇస్తామని చెపుతున్న చంద్రబాబునాయుడు కార్పొరేషన్లు ఎలా ఏర్పాటు చేస్తారో చెప్పాలని ఆయన డిమాండు చేశారు. నాలుగున్నరేళ్లపాటు గుర్తుకు రాని బీసీలు నేడు ఎన్నికలు సమీపించగానే వారిపై ప్రేమ చూపడం ఎన్నికల్లో ఓట్లు కోసమేనన్నారు. వైఎస్సార్ సీపీ నాయకుడు జగన్‌తో మాత్రమే బీసీలకు న్యాయం జరగుతుందన్నారు. వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలో బీసీలకు న్యాయం జరగుతుం దన్నారు. వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలో బీసీల సంక్షేమానికి అనేక పథకాలు ప్రవేశపెట్టిన విషయాన్ని గుర్తు చేసుకోవాలన్నారు. పేద పిల్లలు ఇంజనీరింగు, ఇతర ఉన్నత చదువులు కొనసాగించడానికి వారి కోసం ఫీజు రీఇంబర్స్మెంట్ ఇస్తే ప్రస్తుత ప్రభుత్వం దీన్ని పూర్తి స్థాయిలో కొనసాగించలేకపోతోందని ఆయన విమర్శించారు. ఆరోగ్యశ్రీ ద్వారా పేద ప్రజలకు సంపూర్ణ ఆరోగ్యం ప్రసాదించిన ఘనత రాజశేఖరుడిదేనని ఆయన చెప్పారు. బీసీలందరూ వారి వెనాకలే ఉన్నారని చెపుతున్న వారు ఇన్నేళ్లు బీసీల కోసం ప్రత్యేకంగా చేసిందేమిటో చెప్పాలని ఆయన డిమాండు చేశారు.

# పాఠశాల బస్సు బోల్తా

## 20 మందికి గాయాలు



మాచర్ల : పాఠశాలకు వెళ్తున్న బస్సు బోల్తా పడడంతో 20 మంది విద్యార్థులకు గాయాలైన సంఘటన గుంటూరు జిల్లా వెల్దుర్తి మండలం మండాది వాగు వద్ద సోమవారం ఉదయం జరిగింది. మాచర్లకు చెందిన కృష్ణవేణి టాలెంట్ పాఠశాల బస్సు వెల్దుర్తి మండలం ఉప్పలపాడు గ్రామానికి చెందిన 48 మంది విద్యార్థులతో మాచర్ల వెళ్తోంది. మండాది వాగు వద్ద ఎదురుగా వేరే వాహనం రావడంతో బస్సు డ్రైవర్ దానిని తప్పించబోయి పక్కకు తిప్పాడు. దీంతో బస్సు కల్వర్టు మీద నుంచి వాగులోకి పడింది. బస్సులోని 20 మంది విద్యార్థులకు గాయాలయ్యాయి. వీరిలో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. గాయపడిన విద్యార్థులను మాచర్ల ప్రభుత్వాసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. తీవ్రంగా గాయపడిన వారిని మెరుగైన చికిత్స కోసం గుంటూరు ప్రభుత్వాసుపత్రికి తీసుకెళ్లారు. ఆసుపత్రి వద్ద వైద్యులకు బదులు స్వీపర్లు కట్లు కట్టడంతో వైద్యులు చేయాల్సిన పనిని స్వీపర్ల చేత ఎలా చేయిస్తారంటూ విద్యార్థుల బంధువులు వాగ్వాదానికి దిగారు. క్షతగాత్రులను స్థానిక ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి పరామర్శించారు.

# సిగరెట్ కాల్చిన పైలట్.. 51 మంది మృతి





కాఠ్‌మాండూ: కాక్‌పిట్‌లో విమానం నడుపుతున్న పైలట్ సిగరెట్ కాల్చడం వల్ల ఆ విమానం ప్రమాదానికి గురై 51 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటన గత ఏడాది మార్చిలో నేపాల్‌లో చోటుచేసుకోగా.. దర్యాప్తు అనంతరం ప్రమాదానికి గల కారణాలు తాజాగా వెల్లడయ్యాయి. కాక్‌పిట్‌లో పొగ తాగడం వల్లే ప్రమాదం జరిగిందని అధికారులు విచారణలో తేల్చారు. యూఎస్-బంగ్లా విమానయాన సంస్థకు చెందిన బంబార్డియర్ యూబీజీ-211 విమానాన్ని గత ఏడాది మార్చి 12న నేపాల్‌లోని త్రిభువన్ అంతర్జాతీయ విమానాశ్రయంలో ల్యాండింగ్ చేస్తుండగా ప్రమాదం జరిగి విమానంలో మంటలు చెలరేగాయి. ఈ ప్రమాదంలో నలుగురు సిబ్బంది సహా 51 మంది చనిపోయారు. ప్రమాదం జరిగిన సమయంలో విమానంలో మొత్తం 67మంది ఉన్నారు.

ఘటన జరిగిన సమయంలో ప్రమాదానికి గల కారణాలు తెలియరాలేదు. దీంతో అధికారులు దర్యాప్తు కోసం ప్యానెల్ ఏర్పాటు చేశారు. విచారణ చేపట్టిన ప్యానెల్ కాక్‌పిట్ వాయిస్ రికార్డర్ పరిశీలించింది. విమానం నడుపుతున్న సమయంలో పైలట్ నిబంధనలకు విరుద్ధంగా కాక్‌పిట్‌లోనే పొగ తాగినట్లు గుర్తించారు. కాక్‌పిట్‌లోని సిబ్బంది నిర్లక్ష్యం, ల్యాండింగ్ సమయంలో పరిస్థితిపై అవగాహన కోల్పోవడం కారణంగా విమానం క్రాష్ ల్యాండ్ అయినట్లు తెలిపింది. పైలట్ సిగరెట్ తాగడం వల్లే ప్రమాదం జరిగిందని అధికారులు నిర్ధారించారు.

150 YEARS OF CELEBRATING THE MAHATMA

బినామీ లావాదేవీల్లో ప్రవేశించకండి.
అది అక్రమం మరియు శిక్షార్హం.

- ఒక ఆస్థిని (స్థిర లేదా అస్థిర) ఒకరి పేరు మీద మార్చి లేదా ఉంచి (బినామీదారుడు), కాని అది వేరొకరికి చెందియుండి మరియు వేరొకరు (ప్రయోజనము పొందు యజమాని) దానిని ఆస్వాదించు విధముగా ఏర్పాటు చేసుకున్న లావాదేవి బినామీ లావాదేవి మినహాయింపుల కొరకు బినామీ ఆస్థి లావాదేవి నిరోధక చట్టం 1988ను చూడగలరు.
- బినామీదారు(ఎవరి పేరునైతే బినామి ఆస్తి ఉందో వారు), లబ్ధిదారు (ప్రతిపాదించిన అసలు వ్యక్తి) మరియు బినామీ లావాదేవీలు ప్రేరేపించు మరియు చెయ్యు వ్యక్తులు 7 సంవత్సరాల కొరకు కఠిన కారాగార శిక్ష అనువధించుటతో పాటు బినామీ ఆస్తి యొక్క మార్కెటు విలువతో 25% వరకు అపరాధ రుసుము చెల్లించవలిసియుంటుంది.
- బినామీ ఆస్తి లావాదేవి నిరోధక చట్టం, 2016 క్రింద అధికారులకు తప్పుడు సమాచారము అందించిన వ్యక్తులు 5 సంవత్సరాల వరకు కారాగార శిక్షతో పాటు బినామీ ఆస్తి యొక్క నిజ మార్కెటు విలువలో 10% వరకు అపరాధ రుసుము చెల్లించవల్సి ఉంటుంది.
- బినామీ ఆస్తులు ప్రభుత్వముకు కట్టబెట్టి దాని ద్వారా జప్తు చేయబడును.
- ఈ చర్యలు ఆదాయపు పన్ను చట్టం, 1961 లాంటి ఇతర చట్టముల చర్యలు తీసుకొనబడును.

దీని నిర్మూలించడంలో నీతి నిజాయితీ గల ప్రతి పౌరుడిని ప్రభుత్వానికి సహకరించమని మేము ప్రాధేయపడుతున్నాం.



ఆదాయపు పన్ను శాఖ రూ. 6,900 కోట్లకు పైగా బినామీ ఆస్తులు ఇప్పటికే ఆధీనములోకి తీసుకొని జప్తు చేసుకుంది.

davp 15401/13/0062/1819

www.incometaxindia.gov.in
www.cleanmoney.gov.in
@IncomeTaxIndia
డౌన్‌లోడ్ చేసుకోండి: ఆయకార్ సేతు: పన్ను చెల్లింపు దార్ల సేవల మొబైల్ అప్లికేషన్
ఆదాయపు పన్ను విభాగము
కేంద్ర ప్రత్యక్ష పన్నుల మండలి

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com